# తెలుగు ప్రజలు ఉన్నత స్థానంలో ఉండడమే నా ఆశయం

- తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు



కుప్పం, మార్చి 10 ప్రభాతవార్త : భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే తెలుగు ప్రజలు ఉన్నత స్థానంలో ఉండేలా చూడడమే తన ఆశయమని తెదేపా అధినేత, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం సిబిఎన్ కనెక్ట్ పేరిట తెలుగు యువత, నిరుద్యోగ యువత, న్యాయవాదులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వచ్చే పాతికేళ్లలో తెలుగువారు ఉన్నత స్థాయిలో ఉండేలా తాను ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో యువత అధికంగా ఉన్నారన్నారు. యువత సమాజంలో అందుబాటులో వచ్చిన ఆధునిక టెక్నాలజీని, వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే విషయాన్ని ఇటీవల ఢిల్లీలో జరిగిన సదస్సులో సైతం తాను వెల్లడించినట్లు పేర్కొన్నారు. సిఎం జగన్‌రెడ్డి పాలనలో అరాచకాలు పెరిగి రాష్ట్రం భ్రష్టు పట్టుకుపోయిందన్నారు. న్యాయ స్థానాల ఉత్తర్వులు సైతం ధిక్కరించే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులు వస్తాయని తెలిసి ఉంటే తాను కూడా లా కోర్సు పూర్తి చేసి ఉండేవాడినని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. నిరుద్యోగ యువతకు మరలా అధికారంలో వస్తే తప్పక ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 13న జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని వైకాపా అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారిని మద్యం దుకాణాల వద్ద నిలబెట్టిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయవర్గాలు కూడా తెదేపా అభ్యర్థులకు మద్దతు పలకాలని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, రూరల్‌పార్టీఅధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షుడు మణి, న్యాయవాదులు శ్రీకాంత్, అమర్‌నాథ్, నాలుగు మండలాల తెలుగు యువత నేతలు, ఐటిడిపి బాలాజీ, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త





# దొంగ ఓట్లకు ప్రయత్నిస్తే... చర్యలు తప్పవు

-బ్యాలెట్ పేపర్‌లో అంకెలు మాత్రమే పెన్‌తో వ్రాయాలి
-ఓటరు స్లిప్‌లతో పాటు ఓటరు ఐడి తప్పనిసరి
-ఏజెంట్స్ ఉదయం 7గంటల కల్లా పాస్‌లు పొందాలి -కలెక్టర్ వెంకట రమణారెడ్డి



కలెక్టర్ వెంకట రమణారెడ్డి

తిరుపతిరూరల్, మార్చి10 ప్రభాతవార్త: ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశ్యాల మేరకు రాజకీయ పార్టీలకు పోలింగ్ ప్రక్రియ మరోసారి ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నందు రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశమై, పోలింగ్ ప్రక్రియపై వివరించారు. పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం చేసి ఈనెల 12న జిల్లాలో నాలుగు డివిజన్ కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో తిరుపతి-శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తి-స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల, సూళ్లూరుపేట -ప్రభుత్వ జూనియర్ కళాశాల, గూడూరు-జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 13న పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద రిసిప్షన్ సెంటర్ ఏర్పాటు చేసి బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచి, ఆపై చిత్తూరు స్ట్రాంగ్ రూమ్‌కు తరలింపు జరుగుతుందని, ఈ సమయంలో తప్పసని ఏజెంట్లకు సూచించాలన్నారు. ఒకే ఇంటి నెంబర్‌తో పలు ఓటర్లు ఉన్నాయని, జాబితాలో రావడం జరిగిందని, పూర్తిస్థాయిలో పరిశీలన చేసామని, అందులో నమోదైన అడ్రసు మేరకు పరిశీలించి ఓటరు స్లిప్‌లు పంపిణి చేసామని తెలిపారు. ఏజెంట్లు పోలింగ్ రోజున ఉదయం 7గంటలకు పి.ఓ. వద్ద పాస్‌లు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరు కానివారు ఏవ్వరైన దొంగ ఓట్లు ముద్రించటానికి ప్రయత్నిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సాఫ్ట్‌వేర్ పొరబాటు వల్ల ఒకే అడ్రస్‌లో కొందరి ఓట్లు నమోదైనట్లు తెలిపారు. తిరుపతిలో 13 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు గుర్తించడం జరిగిందని, ఆ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే విధానంలో 1 అంకె లేదా రోమన్ అంకెలు తప్పనిసరి మార్కు చేయాలన్నారు. 1 లేకుండా 2,3,4 ఇలా వేస్తే చెల్లదన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బి.ఎల్.ఓ.లు టెంట్ వేసుకుని మిగిలిన ఓటరు స్లిప్‌లు, ఓటింగ్ విధానం వివరిస్తారని, ఇతర టెంట్లకు అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వైకాపా నుండి వెంకటేష్, సిపిఐ మురళి, సిపిఎం నాగరాజు, టిడిపి చంద్రశేఖర్, బిజెపి వెంకటేశ్వర్లు, ఇతర రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# పక్కాగా ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

- జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్



డమ్మీ కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ

చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త: శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపును పక్కాగా నిర్వహించడానికి సిద్ధం కావాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఆర్‌విఎస్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుపై కౌంటింగ్ పర్సన్స్‌కు రెండవ విడత శిఓణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంను తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల వారీగా నిర్వహించగా డిఆర్ఓ రాజశేఖర్ పర్యవేక్షిస్తే రిటైర్డ్ ఎజెసి, మాస్టర్ ట్రైనర్ విఆర్ చంద్రమౌళి కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జెసి వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ఆర్‌విఎస్ లా కళాశాల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపును ఆర్‌విఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కౌంటింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిష్పక్ష పాతంగా విధులు నిర్వర్తించాలన్నారు. అందుకు భారత ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై రూపొందించిన మాన్యువల్‌పై కౌంటింగ్ అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన పెంచుకొని ఓట్ల లెక్కింపును పక్కాగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, డిఆర్ఓ రాజశేఖర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనే సిబ్బంది తమ విధులను అప్రమత్తంగా నిర్వర్తించాలన్నారు. రిటైర్డ్ ఎజెసి, మాస్టర్ ట్రైనర్ విఆర్ చంద్రమౌళి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి కౌంటింగ్ పర్సనల్స్ కౌంటింగ్ మాన్యువల్‌లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని పేర్కొంటూ కౌంటింగ్ సిబ్బందికి వచ్చిన అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా డమ్మీ కౌంటింగ్ ప్రక్రియను చేపట్టి కౌంటింగ్ పర్సనల్స్‌కు వచ్చిన అనుమానాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, అన్నమయ్య జిల్లాల డిఆర్ఓలు శ్రీనివాసరావు, సత్యనారాయణలు, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, చిత్తూరు, నగరి, కుప్పం, పలమనేరు ఆర్డీఓలు డాక్టర్ రేణుక, సృజన, శివయ్య, మురళి, చంద్రముని, రాణాల్,రామారావు, కిరణ్, కౌంటింగ్ పర్సనల్స్, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నా నియోజకవర్గ అభివృద్ధికి... అక్షరాల రూ.430 కోట్లు

-దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా చంద్రగిరి ఎంఎల్ఏ చెవిరెడ్డి -సక్సెస్ ఫార్ములాకు చెవిరెడ్డి చిరునామా..సేవల్లో పోటీ పడలేం -ఎంపి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి

చంద్రగిరి, మార్చి 10 ప్రభాతవార్త: నా చంద్రగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికై అక్షరాల రూ.430 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఎంఎల్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. ఆత్మీయ నేతకు అండగా నిలుద్దాం.. పల్లెలను అభివృద్ధి వైపు నడిపిద్దాం బహిర ంగ సభ శుక్రవారం తొండవాడ వద్ద గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఎంఎల్ఏ పిలుపు మేరకు నియోజకవర్గం నుండి సభా మైదానానికి 20-25 వేల మంది చేరుకోవడంతో కుర్చీలు లేక రోడ్డు ప్రక్కన బారులుతీరి నిలబడిన ప్రసంగాలను ఆద్యంతం ఓపిగ్గావిన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ నాకుంబాన్ని, నా నియోజకవర్గ ప్రజలను నేను ఏనాడూ వేరుగా చూడలేదన్నారు. అందుకే నా నియోజకవర్గ ప్రజకు కష్టం వచ్చిన ప్రతిసారి అండగా నిలిచానన్నారు. 250 ఆర్ఓ వాటర్ ప్లాంట్‌లు, పర్యావరణ పరిరక్షణకు 10 లక్షల మొక్కలు, 430 రచ్చబండలు, పోలీస్ స్టేషన్, రెవెన్యూ, మండల పరిషత్, ఆసుపత్రులలో ప్రజలు నిరీక్షణకై రిసెప్షన్ సెంటర్లు, చంద్రగిరి మండలంలో 16 ఎయిర్ కండీషన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 1150 సిమెంట్ రోడ్లు, 340 బిటీ రోడ్లు, 115 మెటల్ రోడ్లు, నిర్మించడం జరిగిదన్నారు. అయినా దేనికీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి ప్రచారం పొందలేదన్నారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రాణాంతక మహమ్మారి కరోనా కమ్ముకున్న వేళ భయపడి పారిపోలేదన్న ఆయన బాధితులకు ఆత్మస్థైర్యం కల్పించేందుకు వారితో మాట్లాడాను, అవసరమైన వస్తు సామ గిని ఉచితంగా అందజేసి నేనున్నాంటూ భరోసా కల్పించానన్నారు. అదేవిధంగా రాయల చెరువుఈటి సామర్థ్యం ప్రమాదకర స్థితిలో చేరుకోవడంతో లీకేజీ ఆ ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేసిందన్నారు. ప్రజ భయాన్ని తెలుసుకుని 7 రోజుల పాటు రాయలచెరువు గట్టుపైనే వుంటూ అక్కడే అధికారులతో కలసి నిద్రించి, 50 వేల ఇసుక బస్తాలతో లీకేజీని అడ్డుకోవడం జరిగిందన్నారు. నాపై విమర్శల చేసిన వారి విజ్ఞతకే వదలిపెడుతున్నట్లు తెలిపారు. ప్రజల అభిమానం ఆధరణ నుండి తాను ఎన్నటికీ దూరం కాబోనన్నారు. అదే విధంగా ఎంపి మిధున్‌రెడ్డి మాట్లాడుతూ ఏదైనా కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహించడంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సక్సెస్‌కు చిరునామాగా నిలుస్తారంటూ అభినందించారు. ఆత్మీయ సభ అంటే ఏదో చిన్నపాటి సభగా భావించాననీ, ఇక్కడికి వచ్చాక, మిమ్మల్ని చూశాక సియం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చివుంటే బాగుండేదనిపిస్తుందన్నారు. లోకేష్ పాదయాత్రలో అమ్మఒడి, విద్యా కానుక వంటి పథకాలను నిలిపివే స్తామని చెప్పడం మినహా వాళ్ళు ఏమి చేస్తారో చెప్పడంలే దన్నారు. నియోజకవర్గ అభివృద్ధికై చెవిరెడ్డి శ్రమ అద్భుతమన్నారు. మా నియోజకవర్గంలో తరచూ ప్రజలు చెవిరెడ్డి ప్రజలకు అందించే పండుగ కానుకల గురించి చెబుతుంటారనీ, అయితే ఆయన పోటీ పడటం తమవల్లకాదన్నట్లు తెలిపారు. విశాఖలో జరిగిన సమ్మిట్‌లో రూ.13 లక్షల కోట్లు పెట్టుబడుల రావడం జగనన్న పాలనకు నిదర్శనమన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఏమి చేసింది, ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం ఏంచేస్తున్నదీ మీకందరికీ తెలిసిందే అన్నారు. 2024 ఎన్నికలలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఎంపి రెడ్డెప్ప మాట్లాడుతూ ప్రజా సేవలో అలుపెరగని పోరాటయోధుడు చెవిరెడ్డి అన్నారు. ఇక్కడి ప్రజలకు సేవ చేయలేక కుప్పం పారిపోయిన చంద్రబాబు సొంతూరు నారావారిపల్లిని అభివృద్ధి చేసి చూపి ఘనుడు చెవిరెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి కనుమరుగు కావడం తథ్యమన్నారు. అంతకు ముందు తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రాడ్యుయేషన్ ఎంఎల్‌సి ఎన్నికలలో వైసిపి అభ్యర్థిగా శ్యామ్‌ప్రసాద్ రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించాలని ముక్తకంఠంతో కోరారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆధర్యంలో యూత్ 2 వేల మంది బైక్ ర్యాలీ చెర్లోపల్లి సర్కిల్ నుండి తొండవాడ ఆత్మీ సభ ప్రాంగణం వరకు సాగింది. టాప్ లెస్ జీప్ ఎంఎల్ఏ చెవిరెడ్డి, ఎంపి మిధున్ రెడ్డి మహిళలు పూలవర్షం కురిపిస్తుండగా సభావేదిక వద్దకు చేరుకున్నారు.





శుక్రవారం తొండవాడ వద్ద ఆత్మీయ సభలో ఎంపిలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్, ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

# బడి బయట పిల్లలును... పాఠశాలలో నమోదుకు చర్యలు

-ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో 1వ తరగతి సీట్ల ఖాళీలు ఆన్‌లైన్ పోర్టల్లో నమోదు -ఎన్.సి.డి. సర్వే వివరాలు ఆథార్ అనుసంధానం వేగవంతం చేయాలి -కలెక్టర్ వెంకటరమణారెడ్డి



తిరుపతిరూరల్, మార్చి10 ప్రభాతవార్త: బడి బయట పిల్లలు, డ్రాప్ అవుట్స్ పిల్లలను పాఠశాలలో నమోదుకు చర్యలు చేపట్టాలని, విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు 1వ తరగతి సీట్ల ఖాళీల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్లో ఈనెల 16లోపు తప్పక నమోదు చేయాలని కలెక్టర్ వెంకట రమణారెడ్డి ఆదేశించారు. ఎన్.సి.డి (అసంక్రమిత వ్యాధులు) సర్వేలో గుర్తించిన వ్యాధుల వివరాలను ఆథార్ అనుసంధానంతో ఖచ్చితత్వం గల సమాచారం అందుబాటులో ఉంటుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, స్పందన, గ్రీవెన్స్ అంశాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి వర్చువల్ విధానంలో అమరావతి నుండి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, విద్యా, వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించగా కలెక్టరేట్ నుండి కలెక్టర్ వెంకట రమణారెడ్డి జిల్లా అధికారులతో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరేన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేస్తే, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ అమలకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఎన్‌సిడి సర్వేలో భాగంగా ఆథార్ అనుసంధానం చేసి డేటాబేస్ ఏర్పాటు, ఎబి కార్డ్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ సందర్శన, బి.పి. డయాబెటిక్ గుర్తించి, మందులు, వైద్య సేవలు అందేలా ఉండాలన్నారు. హెచ్3ఎన్2 వైరస్ లాంటివి సమర్ధవంతంగా ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగ నిరోధక శక్తి పెంపొందేలా, ఫ్యామిలీ డాక్టర్ పరీక్షలు నిర్వాహణ, చికిత్సలు చేపట్టాలన్నారు. గర్భిణీలకు ప్రసవం అనంతరం అందించే సేవలు, అనీమియా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బడి బయట పిల్లలను, డ్రాప్ అవుట్స్ పిల్లలను గ్రామ, వార్డుస్థాయిలలో గుర్తించి, వారిని నాన్ రెసిడెన్సియల్ క్యాంప్, సీజనల్ హాస్టల్స్, రెసిడెన్సియల్ పాఠశాలలో చేర్పించాలన్నారు. పాఠశాలల సందర్శనను గ్రామ, వార్డు సచివాలయం మహిళా సంక్షేమ అధికారి, ఎడ్యుకేషన్ సంక్షేమ సహాయకులు తప్పనిసరిగా లక్ష్యాల మేరకు తరచూ సందర్శించి, ఏమైన ఫిర్యాదులు ఉంటే కన్సిస్టెంట్ రిథమ్ యాప్‌లో నమోదు, పరిష్కారం, నిర్ధేశించిన గడువులోపు పూర్తి చేసి, ఆ వివరాలను నిర్ధేశించిన గడువులోపు అప్డేట్ చేయాలన్నారు. జిల్లాలో పదోవతరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖాధికారి శేఖర్‌ను ఆదేశించారు. నాడు-నేడు పనులలో పురోగతి వేగవంతం చేయాలన్నారు. ఉచిత నిర్బంద విద్య, విద్యా హక్కు చట్టం-2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం 25శాతం సీట్లు ఆర్థికంగా వెనకబడిన పేద విద్యార్థులకు 2023-2024 విద్యాసంవత్సరములో అడ్మిషన్స్ తీసుకోవాలన్నారు. ఆర్థికంగా వెనకబడిన తరగతుల పేదవారికి అందించే కుల ధృవీకరణ పత్రాలు, అనాధలకు, హెచ్ఐవి బాధితులకు వికలాంగులకు వెంటనే ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజామాన్యాలు పాఠశాలలోని 1వ తరగతి వివరాలను, సిలబస్, ఖాళీలను ఆన్‌లైన్ పోర్టర్‌లో ఈనెల 16లోపు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ ఎస్ ప్రభావతి, డిఎల్‌డిఓ సుశీలాదేవి, ఐసిడిఎస్ పిడి జయలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్సెల్టెన్సీ పేరుతో... రూ.70 లక్షలు మోసం

- బిటెక్ విద్యార్థులే టార్గెట్ - ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన చిత్తూరు క్రైమ్ పోలీసులు



సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన నిందితులు

చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త: అప్పుడే బిటెక్ పూర్తి చేసి బయటికి వచ్చిన విద్యార్థులను టార్గెట్‌గా ఎంచుకొని వారికి పలు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి వారి నుండి 70 లక్షల రూపాయల మేరకు ఇద్దరు మోసగాళ్ళు మోసం చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన ఇద్దరు నిందితులను చిత్తూరు క్రైమ్ స్టేషన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పెద్దపంజాణి మండలం రాయల్‌పేటకు చెంది అనిల్ కుమార్‌రెడ్డి (33) బెంగళూరు కేంద్రంగా చేసుకొని ఆన్‌లైన్‌లో బిటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు గుర్తింపు పొందిన సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికాడు. అనిల్‌కుమార్‌రెడ్డి చెప్పిన విషయాలపై నమ్మకం కల్గిన కొంతమంది బిటెక్ పూర్తి చేసిన విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వస్తుందని నమ్మకంతో అనిల్‌కుమార్‌రెడ్డి అడిగిన మేరకు డబ్బులు చెల్లించాడు. తిరుపతి కొర్లగుంటలో నివాసం వుంటున్న శ్రీనివాస్‌కు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉద్యోగం ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి అనిల్‌కుమార్ అతని నుండి డబ్బులు తీసుకొన్నారు. ఉద్యోగం ఇప్పుడు వస్తుంది! అప్పుడు వచ్చేస్తుంది! అంటూ శ్రీనివాస్‌కు చెప్పు తిరుపతికి బెంగళూరుకు పలుమార్లు తిప్పించుకొన్నాడు. అనిల్‌కుమార్‌రెడ్డి చేతిలో తాను మోస పోయానని గుర్తించిన శ్రీనివాస్ చిత్తూరు క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో ఈ మేరకు క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి విచారించడం ప్రారంభించారు. ఈ క్రమంలో అనిల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం బెంగళూరు నుండి చిత్తూరుకు వచ్చి పివికెఎన్ డిగ్రీ కళాశాల వెనుకవైపు వున్నట్లు క్రైమ్ పోలీసులకు సమాచారం అందడంతో అక్కడికి వెళ్ళి పోలీసులు అతనిని అరెస్టు చేశారు. అనిల్‌కుమార్‌రెడ్డిని తమదైన శైలిలో విచారించిన క్రైమ్ పోలీసులకు తాను చేసిన మోసాలకు తన స్నేహితుడు శివకుమార్ సహకారం అందించేవాడని చెప్పడంతో పోలీసులు అతనిని సైతం అరెస్టు చేశారు. వీరిద్దరిని పోలీసులు విచారిస్తే బిటెక్ విద్యార్థులకు పలు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని సుమారు 25 మంది యువకులను మోసం చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు చిత్తూరు క్రైమ్ పోలీసులు ఈ కేసును మరింత లోతుగా విచారించడానికి సిద్ధమయ్యారు. అనిల్‌కుమార్‌రెడ్డి వద్ద సాఫ్ట్‌వేర్ ఉగ్యోగాల వలలో పడి మన రాష్ట్రంతో పాటు తెలంగాణ, తమిళనాడుకు చెందిన విద్యార్థులు సైతం మోసపోయినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ మేరకు చిత్తూరు క్రైమ్ పోలీసులు పట్టుబడ్డ ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# సురక్షితంగా ఎస్వీ జూకు చేరిన పులి కూనలు

తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త: నంద్యాల జిల్లా గువ్వలకుంట-బి రిజర్వ్ ఫారెస్ట్ నందు తల్లి పులి తన నాలుగు పిల్ల పులి కూనలను వదిలి వెళ్లింది.ఆ పులి కూనలు తల్లిని వెతుక్కుంటూ దారి తప్పి సమీప గ్రామమైన పెద్దగుమ్మడాపురంలోకి చేరుకున్నాయి.వీటిని చూసిన గ్రామస్తులు అటవీ అధికారులకు సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న అధికారులు పులి కూనలను చూసి వాటి వయసు 50 నుండి 60 రోజులు ఉంటాయని తెలిపారు.తల్లి పులి కోసం వందలాది మంది అటవీ సిబ్బంది అడవి మొత్తం నాలుగు రోజుల పాటు జల్లెడపట్టి వెతికినా ఫలితం లేపోయింది.దీంతో ఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ వారు విజయవాడ ప్రధాన అటవీ సంరక్షణాధికారి ఆదేశాల మేరకు ఓ ప్రత్యేక వాహనంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు స్థానిక ఎస్వీ జూ పార్కుకు వాటిని సురక్షితంగా చేర్చారు.జూకు చేరిన పులి కూనలను అన్ని సదుపాయాలు కలిగిన ఒక ప్రత్యేక గదిలో ఉంచి జూ వెటరినరీ డాక్టర్లు డా॥సత్యప్రకాష్, డా॥అరుణ్‌కుమార్,డా॥థోయబాసింఘ్‌ల సంరక్షణలో ఉంచారు. వీటిలో మొత్తం డీహైడ్రేషన్‌లో ఉన్నాయి.ఒక్కటి మాత్రం చాలా నీరసంగా ఉంది.వాటికి జూ హెల్త్ అడ్వైజరీ కమిటీ వారు పులి పిల్లల ఆరోగ్యం పరీక్షించి శక్తివంతమైన ఆహారంతో పాటు మంచి వైద్యం అందిస్తున్నారు. డాక్టర్లు సూచించిన ఆహారం,మందులను మాత్రమే వాటికి అందిస్తున్నారు. ప్రస్తుతానికి పులి కూనల ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు జూ వైద్య సిబ్బంది తెలిపారు. ఆత్మకూరు నుండి తిరుపతి జూకు పులి పిల్లలను తీసుకొచ్చిన వారిలో పొచింగ్ స్క్వాడ్ మహమ్మద్ హయ్యద్, పి.సుభాష్, వెటరినరీ డాక్టర్లు డా॥వెస్లీ,డా॥జుబేరిలు ఉన్నారు.



అన్ని సదుపాయాలు కలిగిన ప్రత్యేక గదిలో సురక్షితంగా ఉన్న పులి కూనలు..

## నేడు సీజ్ చేసిన వాహనాల వేలం

శాంతిపురం, మార్చి 10ప్రభాతవార్త :
వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన ఏడు ద్విచక్రవాహనాలు, ఓ కారును జిల్లా ఎస్పీ ఆదేశాలతో శనివారం రాళ్లబూదుగూరు పిఎస్లో బహిరంగ వేలం వేయనున్నట్లు ఎస్సై మునస్వామి తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఐదువేల డిపాజిట్ చెల్లించడంతో పాటు జిఎస్టీ కలిగి ఉండాలన్నారు.

## పాఠశాలలకు అగ్నిమాపక సిలిండర్లు పంపిణీ



శాంతిపురం, మార్చి 10 ప్రభాతవార్త :
మండలంలో మొదటి విడత నాడు -నేడు పథకంలో ఎంపికైన 24 పాఠశాలలకు అగ్నిమాపక సిలిండర్లను శుక్రవారం ఎంఇఒ చంద్రశేఖర్ పంపిణీ చేశారు. అలాగే ఈనెల 14న డీ వార్మింగ్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను సైతం వైద్యాధికారుల ద్వారా హెచ్ఎంలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు హెచ్ఎంలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరుశాతం పెంచండి



పెద్దపంజాణి, మార్చి 10 ప్రభాతవార్త :
అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల హాజరుశాతం పెంచేందుకు సిబ్బంది కృషిచేయాలని ఎంపిడిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని శంకర్రాయలపేట గ్రామసచివాలయాన్ని పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో 22మంది పిల్లలకు 18మంది మాత్రమే ఉండటంతో మిగిలిన పిల్లలు హాజరుకానందుకు ఉపాధ్యాయురాలు జోత్స్నను కారణం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణఅధికారి పవన్కుమార్, సుజాత తధితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు టీచర్లపై సస్పెన్షన్ వేటు

- మరో ముగ్గురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

**చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త:** జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు శుక్రవారం ఇద్దరు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు వేయగా మరో ముగ్గురు టీచర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కుప్పం మండలం కుర్మానిపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలో ఎస్జిటి టీచర్గా విధులు నిర్వహిస్తున్న బి.రేఖ విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించడం, విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని పత్రికల్లో వార్తలు రావడంతో ఈ వ్యవహారంపై ఎంఇఓ మహబుబ్ భాషా ప్రాథమిక విచారణ నిర్వహించి డిఇఓకు సమర్పించడంతో డిఇఓ ఆపై సస్పెన్షన్ వేటు వేశారు. అలాగే ఐరాల మండలం మద్దిపట్లపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలో ఎస్జిటి టీచర్గా విధులు నిర్వహించే యు.చక్రవర్తి విధులకు దీర్ఘకాలంగా అనధికారికంగా గైర్హాజరు కావడంతో స్థానిక ఎంఇఓ వేణుగోపాల్ ఇచ్చిన ప్రాథమిక విచారణ నివేదిక మేరకు డిఇఓ విజయేంద్రరావు ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. అలాగే నగరి మండలం కరకట్టపురం ఎంపిపిఎస్ పాఠశాల పిఎస్ హెడ్మాస్టర్ టి.ప్రసాద్, ఉపాధ్యాయుడు రవిబాబులు లెసన్ ప్లాన్లు సక్రమంగా రాయకపోవడం, టీచర్ డైరీ సక్రమంగా నిర్వహించకపోవడంతో ఎంఇఓ శ్రీదేవి ఇచ్చిన ప్రాథమిక నివేదిక మేరకు డిఇఓ విజయేంద్రరావు వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఐరాల ఎంపిపిఎస్ పాఠశాల ఎస్జిటి కార్తీక్రాజ్ గత నెల నుండి సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని ఎంఇఓ ఇచ్చిన నివేదిక మేరకు ఆయనకు డిఇఓ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## పక్కాగా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం : కమీషనర్



**చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను క్షేత్ర స్థాయిలో పక్కాగా నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. ఈ నెల 14 నుండి 18వ తేదీ వరకు నిర్వహించే నేషనల్ డీవార్మింగ్ డే పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పిల్లల కడుపుల్లోని నులిపురుగులను నివారించడం ద్వారా వారిని ఆరోగ్యంగా వుంచుకోవచ్చునన్నారు. ఒక్క ఏడాది పిల్లవాడి నుండి 19 సంవత్సరాల వయస్సు వున్న వారికి నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయవచ్చునన్నారు. ఈ మాత్రల పంపిణీ కోసం అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అలాగే మాత్రల ఉపయోగించడంపై ఉపాధ్యాయులకు వైద్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యాప్లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవేంద్రవర్మ, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ప్రజారోగ్య విభాగ అధికారులు, అర్బన్ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కల్లూరు, మార్చి10 ప్రభాతవార్త :** ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మహిళా కార్యదర్శి పార్వతి అన్నారు. శుక్రవారం రాజులపల్లె దళితవాడలో వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మహిళలపై పనిబారం, గృహహింస, అత్యాచారాలు, వరకట్న వేధింపులు, బాల్యవివాహాలు అరికట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రాంగణ ఎంపికల్లో 15మంది కెడిసి విద్యార్థులు ఎంపిక



కుప్పం, మార్చి 10 ప్రభాతవార్త : కుప్పం డిగ్రీ కళాశాలలో శుక్రవారం జస్ట్ డయల్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 15మంది కెడిసి విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు చైర్ పర్సన్ శాంత నాగరాజ్ తెలిపారు. వీరికి ఏడాదికి 3లక్షల వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాలలో దశలవారీగా ఇస్తున్న శిక్షణ, ఉద్యోగావకాశాలతో తాము ఉద్యోగాలు సాధిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, పిఐ సుమయ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీచే 3.80లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



కుప్పం, మార్చి 10 ప్రభాతవార్త : చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్జె భరత్ శుక్రవారం ఇద్దరికి 3.80లక్షల సిఎం సహాయనిధి చెక్కులను తన క్యాంప్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. గుడుపల్లె మండలం కుప్పిగానిపల్లి పంచాయతీ కోటచెంబగిరికి చెందిన మునిరాజుకు 1.80లక్షలు, అలాగే గుడుపల్లె కాలనీకి చెందిన నవీన్కుమార్కు 2లక్షల చెక్కును అందించారు. కార్యక్రమంలో గుడుపల్లె కో కన్వీనర్ రామూర్తి, సర్పంచ్ చెంగాచలం, ఎఎంసి డైరెక్టర్ వెంకటస్వామి, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

## 10కిలోల గంజాయి స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్



కుప్పం, మార్చి 10 ప్రభాతవార్త : కుప్పం - పలమనేరు జాతీయ రహదారి గుడుపల్లె మండలం చప్పిడిగడుగులు వద్ద ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి పది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ రియాజ్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం ఉదయం శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ మాదనపల్లికి చెందిన మునివెంకటప్ప (55) అనే వ్యక్తిని అదుపులో తీసుకుని పది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. వైజాగ్కు చెందిన ఓ వ్యక్తి ఈ గంజాయిని కుప్పంకు తెచ్చి మునివెంకటప్పకు అందిస్తాడని మునివెంకటప్ప గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి కుప్పం, బెంగళూరు ప్రాంతాల్లో విక్రయిస్తాడని తెలిపిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్సై రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

**కుప్పంరూరల్, మార్చి 10 ప్రభాతవార్త :** కుప్పం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలను శుక్రవారం కొత్తపల్లి పిహెచ్సి డా॥ సుభాష్రాజా ఎంఇఓ మహబూబ్ బాషా, ఉపాధ్యాయులకు అందించారు. ఈనెల 14న డీ వార్మింగ్డే సందర్భంగాపాఠశాలల్లోవిద్యార్థులకుఈనులిపురుగులనివారణమాత్రలు పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ఈమాత్రలతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదని విద్యార్థులు సులభంగా వాడవచ్చన్నారు.

## గుంతలు తీశారు.. కాల్వలు నిర్మించడం మరిచారు !!



**కుప్పంరూరల్, మార్చి 10 ప్రభాతవార్త :** కుప్పం మున్సిపాలిటీ పరిధి ఎన్టీఆర్ కాలనీలో డ్రైనేజీ కాలువలు త్వరితగతిన నిర్మించాలని ఆ ప్రాంత ప్రజలు మున్సిపల్ కమిషనర్ రవిరెడ్డిని కోరారు. సుమారు నాలుగు నెలల క్రితం కాలనీలో పలుచోట్ల డ్రైనేజీ నిర్మాణం కోసం గుంతలు తీశారని అయితే కాలువలు నిర్మించకపోవడంతో ఈ గుంతల్లో పడి తరచూ పిల్లలు, వృద్ధులు ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కమీషనర్ త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శాంతిపురం, మార్చి 10 ప్రభాతవార్త :** స్థానిక 132/33 కెవి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఉన్న రాళ్లబూదుగూరు, శాంతిపురం, శివరాంపురం ఫీడర్లలో నిర్వహణ పనుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కో ఛైర్మన్ సెంధిల్కుమార్, ఎండి సుబ్రమణ్యం, ఎడి హిమ్మత్ సాగర్ తెలిపారు. ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 4గంటల దాకా రాళ్లబూదుగూరు, శాంతిపురం, వెంకటేపల్లి, దండికుప్పం, శివరాంపురం, గాంధీనగరం, ఆరిమానుపెంట సబ్స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## కోటి మొక్కలు నాటడమే ప్రధాన లక్ష్యం

**చిత్తూరురూరల్, మార్చి10 ప్రభాతవార్త:** భారతదేశంలో కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి ప్రేమతరువు నామకరణం చేసి పట్టణంలోని పలుప్రాంతాలలో శుక్రవారం మొక్కలను నాటినట్లు సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మధుసూదనం, కన్వీనర్ శేషనారాయణలు తెలిపారు. మందిరంలో పూజలు నిర్వహించిన అనంతరం పివికెయస్ గవర్నమెంట్ కళాశాల ప్రాంగణంలోని మెడిటేషన్ సెంటర్, ప్రశాంతినగర్లోని స్వామి అయ్యప్ప దేవాలయ ప్రాంగణం తదితర ప్రాంతాలలో మొక్కలను శాస్త్రోక్తంగా నాటినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు పాండురంగం, గజేంద్రరెడ్డి, దేవరాజులు, విశ్వనాథం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఎంఇఓగా చంద్రశేఖర్

పుంగనూరు, మార్చి 10 ప్రభాతవార్త :
మండల ఇన్చార్జి ఎంఇఓగా గంగవరం విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ను నియమిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి సి.విజయేంద్రరావు ఆదేశాలు జారీచేశారు. ఈమేరకు అదనపు బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణ, మండలపరిధిలోని పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. కాగా ఇదివరకు ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంఇఓ వెంకటరమణారెడ్డి ఈనెల 23వరకు మెడికల్లీవులో వెళ్ళారు.

## పలు ఆలయాలకు ఎన్వీఆర్ట్రస్టు విరాళలు

పుంగనూరు, మార్చి 10 ప్రభాతవార్త :
దేవాలయాలు, విద్యాలయాలతో పాటూ పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్వీఆర్ట్రస్టు శుక్రవారం పలు ఆలయాలకు విరాళలంచింది. ఈసందర్భంగా పారిశ్రామిక వేత్త, ట్రస్టు నిర్వాహకులు వేణుగోపాల్రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పిచ్చిగుండ్లపల్లి బోయకొండ గంగమ్మ ఆలయానికి రూ.20 వేలు, బరిణేపల్లి శ్రీరామాలయానికి రూ.15వేలు, రామసముద్రం మినికి గుంతవారిపల్లి శ్రీవినాయక ఆలయానికి రూ.15వేలు, చదళ్ళలోని పేద విద్యార్థి ధనూష్కు రూ.15వేలు, ఆదే గ్రామంలోని చంద్రప్పకుమార్తె వివాహానికి రూ.7వేలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి శివకుమార్రెడ్డి, నరేంద్రరెడ్డి, నారాయణరెడ్డి, సుదీప్రెడ్డి, వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

## మామిడి రైతులు వెంటనే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

సదుం మార్చి10 ప్రభాతవార్త :
ప్రస్తుతం మనజిల్లా వ్యాప్తంగా మామిడి పంట పూత మరియు పిందె దశలో ఉన్నదని ఈదశలో తెగుళ్లవ్యాప్తి ఉదృతంగా ఉంటుందని మండల హార్టికల్చర్ అధికారిణి సంతోషిణికుమారి తెలిపారు. రైతులు ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం తేనెమంచుపురుగు అనే బంక రోగం, తామరపురుగు మరియు గొంగళిపురుగుల రోగం వస్తున్నాయని చెప్పారు. తెనేమంచు పురుగులు గుంపులుగా చేరి లేత ఆకులు పూతకాడలు, పూలు మరియు లేత పిందెలను ఆశించి వాటి నుంచి రసాన్నిపీలుస్తాయన్నారు. తద్వారా ఆకుల చివర్ల అంచులు మాడిపోతాయన్నారు. పూత రాలిపోయి పిందెలు ఏర్పడవు, ఒక వేళ ఏర్పడిన వెంటనేరాలిపోతాయన్నారు. నివారణకుగాను టోకన్ అనే మందును 0.2 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపిలేదా చెస్ అనేమందును 0.3 మిల్లీలు లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా తామర పురుగు నివారణకు టాపుజ్ మందును 2మిల్లీలు ఒక లీటరు నీటికి చొప్పున లేదా ఓడిస్టాట మందును 2మిల్లీ లీటర్లను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈపురుగు మందులలో ఏదో ఒకటి వాడేటప్పుడు వేపనూనె రెండు మిల్లీలు లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసినట్లైతే మెరుగైన ఫలితం ఉంటుందని పేర్కొన్నారు.

## 400 లీటర్ల సారా ఊట ద్వంసం

సదుం, మార్చి10 ప్రభాతవార్త :
మండల పరిధిలో నాటుసారా తయారీపై సదుం పోలీసులు దాడి చేసారు. ఎస్ఐ మారుతి తెలిపిన మేరకు వారికి అందిన సమాచారం మేరకు గొడ్లవారిపల్లె వద్ద నాటుసారా తయారు చేస్తున్న విషయం మామి డితోట వద్దకు వెళ్లి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో సారాబట్టీ కనపడింది. అక్కడ 400 లీటర్ల ఊటను ద్వంసంచేశారు. అక్కడే ఉన్న మనోహర అనే వ్యక్తిని పట్టుకుని అతని వద్ద నుంచి 5లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకున్నారు. అతన్ని అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు.

## 14న నులిపురుగుల నివారణ దినోత్సవం

**సదుం, మార్చి10 ప్రభాతవార్త :** మండల పరిదిలో ఈనెల 14న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెరకువారిపల్లె ప్రాథమిక వైద్య ఆరోగ్య అధికారి గిరీష తెలిపారు. ఈమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, ఎంఈఓ శ్రీరాములు, ఆరోగ్య పర్యవేక్షకులు నీలకంఠ, ఉదయబాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## నేటి నుంచి మద్యంషాపులు మూత

కోట, మార్చి 10 ప్రభాతవార్త :
ఎంఎల్సి ఎన్నికల దృష్ట్యా వాకాడు సర్కిల్ పరిధిలోని మద్యం విక్రయ కేంద్రాలను ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మూసివేస్తున్నట్లు సెబ్ సిఐ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఆమె శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ చిట్టమూరు మండలంలో మూడు షాపులు, వాకాడు మండలంలో ఐదు షాపులు, కోట మండలంలో ఆరు షాపులను మూసివేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మద్యం షాపులను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఎవరైనా మద్యం సేవించినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ ప్రసన్నలక్ష్మి హెచ్చరించారు.

## ఓటరు చీటీతో పాటు గుర్తింపుకార్డు చూపాలి

కోట, మార్చి 10 ప్రభాతవార్త :
ఎంఎల్సి ఎన్నికల నిర్వహణపై ఓటర్లు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఓ భవాని చెప్పారు. ఆమె శుక్రవారం మాట్లాడుతూ ఓటరుకు ఇచ్చిన చీటీతో పాటు నిర్దేశించిన గుర్తింపు కార్డు చూపితేనే ఓటు వేసేందుకు అనుమతిస్తారని స్పష్టం చేశారు. 13వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరుగుతుందన్నారు. నిర్దేశించిన సమయంలో పోలింగ్ కేంద్రంలోకి వస్తే వారికి ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తామన్నారు. పిఓ ఇచ్చిన పెన్తోనే క్రమసంఖ్యలను ప్రాధాన్యత క్రమంలో నమోదు చేయాల్సి ఉందన్నారు.

## దొరవారిసత్రంలో జోరుగా పత్తి సాగు



దొరవారిసత్రం, మార్చి 10 ప్రభాతవార్త :
దొరవారిసత్రం మండలంలోని అక్కరపాక, ఎన్ఎంఅగ్రహారం, పోలిరెడ్డిపాలెం, ముత్తరాశిపాలెం, తన యాలి, బూదూరు తదితర గ్రామాల్లో జోరుగా పత్తి సాగును చేపడుతున్నారు. గ్రామాల్లో వరిపంట వేసి ఆ పంట పూర్తవడంతో ఆరుదల పంటల్లో ఒకటైన పత్తి సాగుపై రైతులు మొగ్గు చూపుతున్నారు. అయితే పత్తిసాగు విధానంపై అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రైతులు పలు కంపెనీల ద్వారా పత్తి విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నారు. ఈ సాగులో కొన్ని వంగడాల రకాలు మంచి ఫలితాలు అందిస్తున్నాయి. మరికొన్ని ఫలితం అందించడంలో విఫలమవుతున్నాయి. అయితే సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులకు తెలిసీతెలియక నష్టపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయాధికారులు స్పందించి మంచి వంగడాల విత్తనాలు రైతులకు అందజేయాలని కోరుతున్నారు.

## నల్లబ్యాడ్జిలతో ఉద్యోగులు నిరసన

కోట, మార్చి 10 ప్రభాతవార్త :
రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో మండలంలోని ఎన్జిఓలు శుక్రవారం నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే బకాయిలు చెల్లించాలని ఎన్జిఓల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెలాఖరులోగా చట్టబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలు చెల్లించకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఉద్యోగులు తెలిపారు.

## గూడూరులో మాజీ ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం



గూడూరు, మార్చి 10 ప్రభాతవార్త :
భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు తిరుపతి పార్లమెంట్ ప్రధానమంత్రి అవాజ్ యోజన ఇన్ఛార్జ్, గూడూరు నియోజకవర్గ బిజెపి ఎంఎల్సి ఎన్నికల కన్వీనర్ పాపారెడ్డి పురుషో త్తంరెడ్డి ఘన స్వాగతం పలికారు. శుక్రవారం వెంకయ్యనాయుడు నెల్లూరు జిల్లా పర్యటన ముగించుకొని చెన్నైకి వెళ్లేందుకు గూడూరు రైల్వేస్టేషన్కు రాగా, పురుషోత్తంరెడ్డి హృదయ పూర్వకంగా ఘన స్వాగతం పలికారు. వెంకయ్యనాయుడు పాపారెడ్డిని ఆప్యాయతగా పలక రిస్తూ కుటుంబ క్షేమ సమాచారాలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బిజెపి సీనియర్ నాయకుడు ఆనందరెడ్డి, గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు అరికట్ల బాలకృష్ణమనాయుడు ఉన్నారు.

## నాయుడుపేటలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

**నాయుడుపేట, మార్చి 10 ప్రభాతవార్త :** నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో శుక్రవారం సావిత్రిబాయి జ్యోతిరావు పూలే 126వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్, ఉపాధ్యక్షులు రామయ్య, నాయుడుపేట మండల అధ్యక్షులు సులేమాన్, నాయుడుపేట మండల ఉపాధ్యక్షులు రాము, ఎస్కె షరీఫ్, నాయుడుపేట కమిటీ సభ్యులు నరేష్, ప్రతాప్, శేఖర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో రాబోయేది చంద్రన్న ప్రభుత్వమే

- మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం



**ఓజిలి, మార్చి 10 ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం కంకణాల రామ్మోహన్నాయుడు నివాసంలో మండల టీడీపీ అధ్యక్షుడు విజయ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కంకణాల వరప్రసాద్నాయుడు ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు, మేధావులు, ప్రభుత్వ ఉద్యోగులు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు. సమస్యలు పరిష్కరించడంలో టీడీపీతోనే సాధ్యమని, వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపు చర్యలను వ్యతిరేకించడానికి, టీడీపీకి ఓట్లు వేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలను విదేశీ విద్యకు దూరం చేసి రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు, అక్కాచెల్లెమ్మలు, అన్నతమ్ముళ్లు, ప్రభుత్వ ఉద్యోగులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ తెస్తామని నిరుద్యోగులను మోసం చేశారని గుర్తు చేశారు. వివిధ రకాల యాప్స్తో ఉపాధ్యాయులను, ప్రజలను వైసీపీ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని నెలవల కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు విజయ్కుమార్నాయుడు, యువ నాయకులు కంకణాల వరప్రసాద్నాయుడు, కార్తీక్రాజు, సుబ్రహ్మణ్యం రాజు, షేక్ ఖలీల్, అల్లాబక్షు, పాడి వెంకటసుబ్బయ్య, రఫీ, సివి యాదవ్, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ వంద శాతం పూర్తి చేయాలి

వడమాలపేట, మార్చి 10 ప్రభాతవార్త:



నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య అధికారి సుధా రాణి పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె వడమాలపేట ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షించారు. ఈ నెల 14,18 తేదీల్లో జరగబోవు ఈ కార్యక్రమానికి మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు సమిష్టిగా కృషి చేసి ఒక్క బిడ్డను కూడా వదలకుండా మాత్రలు మింగించాలన్నారు. అంగన్వాడీ, స్కూల్స్, కళాశాలల్లో పిల్లల వివరాల జాబితాలను పరిశీలించారు. మధ్యాహ్నం 1 గంట లోపు ప్రతిస్కూలుకు నులి పురుగుల మాత్రలు సరఫరా చేసి రసీదు తీసుకోమ న్నారు. మాత్ర వేయుటకు ముందు చేతులు సబ్బు నీటితో శుభ్రం చేసుకోవానల్నారు. సకాలంలో రిపోర్టు లను అధికారులకు సమర్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి, ఏవో శేఖర్, సూపర్వైజర్ చంద్రమోహన్, ఆరోగ్య పర్యవేక్షకులు గౌరి, సీనియర్ అసిస్టెంట్ దొరస్వామి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోండి

వడమాలపేట, మార్చి 10 ప్రభాతవార్త:
పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పుత్తూరు సహాయ సంచాలకులు డా. గురునాథం పేర్కొన్నారు. జాతీయ పశు వ్యాధి నిర్మూలన పథకం కింద రాష్ట్ర పశు సంవర్ధకశాఖ వారిచే మార్చి 1వ తేదీ నుంచి 31 వరకు జరుగుతున్న 31వ జాతీయ గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం మండలంలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం పాదిరేడు గ్రామంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో పాడి రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పుడు 31వ దఫా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేస్తున్నామని, ఈ టీకాల వల్ల పాలు తగ్గడం కాని, సూటి ఆవులు ఈసుక పోవడం కాని జరగదని, అంతేకాక పశువుఈ జబ్బు బారిన పడితే పాల ఉత్పత్తే కాక పునరుత్పత్తి కూడా తగ్గిపోయి ఎటువంటి ఉపయోగం లేకుండా పోతుందని, కావున ఈ కార్యక్రమం ఆవశ్యకతను గుర్తించాలని రైతులను కోరారు. అపోహలను విడనాడి ప్రతి పశువుకు టీకాలు వేయాలని దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా. మురళీధర్రెడ్డి, డా. శ్రీదేవి, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ లోకనాథం, పశు వైద్య సహాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మునెమ్మకు ఆర్థిక సాయం



**వడమాలపేట, మార్చి 10 ప్రభాతవార్త:** వడమాలపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ మునెమ్మకు రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.25 వేలు ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. మునెమ్మ భర్త వెంకటాద్రి ఇటీవల మృతి చెందాడు. మంత్రి రోజా సోదరుడు రామ్ప్రసాద్రెడ్డి రామసముద్రం ఎస్టీ కాలనీకి వెళ్లి మునెమ్మను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా 25 వేలు ఆర్థిక సహాయంను అందజేశారు. కార్యక్రమంలో వడమాలపేట వైస్ ఎంపీపీ ఉపేంద్రవర్మ, సర్పంచ్లు ధర్మయ్య, అంజమ్మ, శ్రీవిద్య, వైసీపీ నాయకులు సదాశివయ్య, రాజశేఖర్, కిరణ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపితోనే అభివృద్ధి సాధ్యం

- జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్కుమార్రెడ్డి



వెంకటగిరి, మార్చి 10 ప్రభాతవార్త :
వైసిపితోనే అభివృద్ధి సాధ్యమని వైసిపి నియోజవర్గ సమన్వయ కర్త, జిల్లా పార్టీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్కుమార్రెడ్డి తెలిపారు. ఆయన నివాస గృహంలో వైసిపి కార్యకర్తలు, నాయకులు, కౌన్సిలర్స్తో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంఎల్సి ఎన్నికల్లో వైసిపి బలపరిన అభ్యర్దులు శ్యాంప్రసాద్రెడ్డి, చంద్రశేఖర్రెడ్డిల గెలుపుకు కృషిచేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు, నిరుద్యోగుల సమస్యలను సిఎం జగన్మోహన్రెడ్డి పరిష్కరిస్తారని తెలిపారు. మావేశంలో పద్మసాలే కార్పోరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రచార విభాగం అద్యక్షులు నెమ్మపూడి సురేష్రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పోలేరమ్మ ట్రస్టుబోర్డు మాటి చైర్మన్ పి ప్రసాద్రెడ్డి , కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలు పై అవగాహన కలిగి ఉండాలి



వాకాడు, మార్చి 10 ప్రభాతవార్త :
ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోట జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ తెలిపారు. శుక్రవారం వాకాడు మండలం వెంకటరెడ్డిపాలెం, పల్లిపాలెం పరిధిలోని న్యాయ విజ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆయా గ్రామాల్లో జరుగుతున్న పరిస్థితులు బట్టి చట్టాలు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు కూడా పూర్తి స్థాయిలో చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక దుకాణాలపై వేలం పాటలు



చిల్లకూరు, మార్చి 10 ప్రభాతవార్త :
మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో ఈనెల 14 నుండి 17 వ తేది వరకు జరుగు ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు సంబంధించి జాతర నాలుగురోజులు తాల్కికంగా దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలంలో తహసిల్దారు జి స్వర్ణ అధ్వర్యంలో శుక్రవారం సచివాలయం వద్ద వేలం పాటలు నిర్వహించారు. ఈ పాటలలో ప్రసన్నలక్ష్మీ 7 లక్షలా 21 వేలకు పాడుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో డిఎల్పిఒ వెంకటరమణా, ఎస్ఐ బి గోపాల్, ఇఒ నవీన్కుమార్, విఆర్ఒ రామచంద్రయ్య, గ్రామ సర్పంచ్ నాగమ్మ, పంచాయితీ కార్యదర్శులు చంద్రశేకర్, సాయిరావమ్మతదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారికి వెండి కిరీటిం బహుకరణ



చిల్లకూరు మార్చి 10 ప్రభాతవార్త :
మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలిసియున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారికి దాతల సహాయంతో ఒక కేజి 228 గ్రాముల వెండి కిరిటం , పత్రాలు దాతలు శుక్రవారం ఆలయ మాజీ చైర్మన్ వేమారెడ్డి మురళీమోహన్రెడ్డి, ఇఒ నవీన్కుమార్కి అందజేశారు.

## ఇంటిపన్నుల బకాయిదారులకు నోటీసులు జారీ

**తొట్టంబేడు, మార్చి 10 ప్రభాతవార్త :** మండలంలోని తొట్టంబేడు పంచాయతీలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఇంటిపన్నుల మొండిబకాయిలను వసూలు చేయాలని కోరుతూ మండల ఇన్‌ఛార్జి ఎంపిడిఓ తరుణాక్షిరెడ్డి తొట్టంబేడు సీనియర్ పంచాయతీ కార్యదర్శి హంసా ప్రకాష్‌ను కోరారు. ఈసందర్భంగా తరుణాక్షిరెడ్డి మాట్లాడుతూ తొట్టంబేడు గ్రామ పంచాయతీలో ఇంటిపన్నుల దీర్ఘకాలిక బకాయిలు ఉన్న ఇంటి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు తొట్టంబేడు గ్రామ పంచాయతీలోని 2020-21, 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు దీర్ఘకాలిక ఇంటిపన్ను బకాయిలు జతపరచిన అనెక్జర్ మేరకు 192మంది ఇంటి యజమానులు రూ.15,24,966లక్షలు బకాయిలు ఉన్నాయని మరియు మూడు సంవత్సరాల బకాయిలు ఉన్న వారందరికీ డిమాండ్ నోటీఉలు మరియు ఆఖరి నోటీసులు అందించినట్లు తెలిపారు. బకాయిదారులు అధికారులకు సహకరించి ఇంటిపన్నులు చెల్లించాలని కోరారు.

## ధర్మాన్ని కాపాడాల్సింది న్యాయవ్యవస్థే!

వీడియో కాన్ఫరెన్సులో చంద్రబాబునాయుడు

**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో నెలకొన్న అస్తవ్యస్థ వ్యవస్థను చక్కదిద్దాల్సిందే, ధర్మాన్ని కాపాడాల్సింది న్యాయవ్యవస్తే అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పిలుపు నిచ్చారు. శుక్రవారం చంద్రబాబునాయుడు వీడియోకాన్ఫరెన్సును నిర్వహించారు.ఈ కార్యక్రమాలను స్థానిక ఎన్‌టిఆర్ భవన్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో న్యాయవాదులను శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సారథ్యంలో సమావేశ పరచారు.ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు పరిపాలన చేస్తున్న వారికి న్యాయ స్థానాలంటే లెక్కలేకుండా పోయిందన్నారు. అంతేకాక కోర్టులు ఎన్ని సార్లు మొట్టికాయలు వేస్తున్నా ఖాతరు చేయటం లేదన్నారు. పైగా న్యాయస్థానాలనే తప్పు దారి పట్టించే పరిస్థితి చోటు చేసుకుందన్నారు. ఈ ప్రమాదం నుంచి ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థపై ఉందన్నారు.

***శ్రీకాళహస్తిలో ప్రజాస్వామ్యాన్నికాపాడండి:***

ఈ సందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాము శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 35 సంవత్సరాల పాటు పరిపాలించినా ఎప్పుడూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేకార్యక్రమాలను చేపట్టలేదన్నారు. అంతేకాక పోలీసు వ్యవస్థను ఎప్పుడూ వినియోగించుకోలేదని వివరించారు.పోలీసులు నేడు అధికార పార్టీకి తాబేదార్లుగా మారి తెలుగుదేశం పార్టీని ఇబ్బందిపెడుతున్నారని ధ్వజమెత్తారు.పోలీసులు రాబోయేది తెలుగుదేశం పార్టీ అని గుర్తించలేకపోతున్నారన్నారు. నేడు ఏ అధికారి అయితే తెలుగుదేశం పార్టీని ఇబ్బంది పెడుతున్నారో వారందరి లెక్కలు తెల్చుతామని హెచ్చరించారు. పోలీసులు వారి విధులను చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.కొందరు పోలీసులు అధికార పార్టీ చెప్పినట్లు వ్యవహారిస్తూ సంబంధం లేని కేసులు నమోదు చేస్తూ వారి మెప్పు కోసం వ్యవస్థను తప్పు దారి పట్టిస్తున్నారని ఈ ప్రమాదం నుంచి న్యాయవ్యవస్తే కాపాడాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో పలువురు న్యాయవాదులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో ఆర్‌ఎంపీ డాక్టర్లుగా పిలవబడే వారిదే హవా!

-ఏకంగా సర్జరీలు చేసేస్తున్న వైనం

**రేణిగుంట, మార్చి 10 ప్రభాతవార్త:**



రేణిగుంట పట్టణంలో కొంత మంది ఆర్‌ఎంపీలుగా పిలువడేవారు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారు. వీరు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. ఏకంగా సర్జరీలు కూడా చేస్తున్నారు. వీరి బిల్డప్ అంతా ఇంతా కాదు. ఎంబీబీఎస్, ఎంఎస్, ఎండీ, ఎఫ్ఆర్‌సీఎస్ చేసిన వైద్యులు కూడా వీరి బిల్డప్ ముందఉ ఎందుకు పనికిరారు. రోగుల పేదరికాన్ని నిరక్షరాస్యతను, అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని ఎలాంటి వద్యం అయినా చేసేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం వైద్య నిపుణుల వద్దకు పంపాల్సిన వీరు ఎంతటి వైద్యాన్ని అయినా చిటికెలో చేసి ప్రాణాల మీదకు తెస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారికున్న పలుకుబడి వల్ల నష్టపోయిన వారు ఏమి మాట్లాడలేకపోతున్నారు. ఈ మధ్యకాలంలో ఓ బాబు బొటన వేలుకు సర్జరీ చేసి సగం వరకు వేలు తీసేసిన సంఘటన పట్టణంలో సంచలనం రేపింది. బొటన వేలు ఖరీదు 50 వేల రూపాయల నిర్ధారణ జరిగింది. బాధితులు ఏమి చేయలేక నిస్సహాయంగా ఒప్పుకోక తప్పలేదు. ప్రశ్నించిన వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించినట్లు సమాచారం. ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి సర్జరీలు ఎన్నో జరిగాయని అంటున్నారు. ఒక ఘనుడు మనుషులకే కాదు జంతువులకు కూడా వైద్యం చేస్తున్నట్టు చెబుతున్నారు. వీళ్ళకి సర్జరీ చేసే అర్హత ఉన్నదా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వారికున్న పరపతి, ధన బలంతో బాధితుల నోరు కట్టేస్తున్నారు. రోగి తరపున బాధితులను భయబ్రాంతులకు గురి చేసి ఫిర్యాదు చేయకుండా చేస్తున్నారని అంటున్నారు. అందరూ నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారని కాదు. ఒకరిద్దరు పెట్రేగిపోతు న్నారు. వారు ఎవరన్నది అందరికి తెలుసు. ఇప్పటికైనా వైద్యశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే వీరి ఆగడాలు శృతి మించి పోవడం తథ్యం. మండల వైద్యాధికారి ఛత్రప్రకాష్‌రెడ్డి వివరణ ఇస్తూ వీరికి ఇంజక్షన్ వేసే, సెలైన్ పెట్టే అర్హత లేదన్నారు. వారు వైద్యం చేస్తున్న రూముకు క్లినిక్ అని కూడా పెట్టకూడదన్నారు. ప్రాథమిక చికిత్స సెంటర్ అని పెట్టాలన్నారు. చిన్న చిన్న దెబ్బలకు, ప్రాథమిక చికిత్స చేసి వైద్య నిపుణుల వద్దకు పంపాలే తప్ప కనీసం గాయాలకు కుట్లు కూడా వేయకూడదన్నారు. సెంటర్‌లో సాధారణమైన మందులు తప్ప ఇబ్బంది కలిగించేవి ఉంచుకోవడం, ఇవ్వడం, నేరంగా పరిగణిస్తారన్నారు. అనుసంధానంగా మందులదుకాణాలుపెట్టకూడదన్నారు.మెడికల్‌షాపుపెట్టాలంటేకనీస విద్యార్హత డీ ఫార్మసీ ఉండాలన్నారు.

**న సర్జరీ చేయడం నేరం : డీఎంహెచ్‌వో శ్రీహరి** ఆర్‌ఎంపీలుగా పిలువబడుతున్న వారు సర్జరీలు చేయడం నేరమన్నారు. అలా సర్జరీ చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టడానికి, సెంటర్లను సీజ్ చేయడానికి వెనుకాడమన్నారు. కనీసం ఇంజక్షన్ వేయడానికి కూడా అర్హత లేని వారు సర్జరీలు ఎలా చేస్తారంటూ ప్రశ్నించారు. ఇప్పటికే తమ బృందాలు పరిశీలనలు చేస్తున్నాయని పట్టుబడిన వారిని ఉపేక్షింపమన్నారు. ప్రజల్లో అవగాహనఉండాలన్నారు.అలాంటివారి వద్దకు వైద్యానికి వెళ్ళకుండా వైద్య నిపుణుల వద్ద వైద్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా వైద్యం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

## మృతురాలి దహనక్రియలకు ఆర్థిక సాయం

తొట్టంబేడు, మార్చి 10 ప్రభాతవార్త:



మండలంలోని పొయ్య గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న పైపూరి.గంగమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడంతో విషయం తెలియగానే మృతురాలికి మండల వైకాపా సీనియర్ నాయకులు ఉన్నంవాసుదేవనాయుడు, ఎంపిపి ఉన్నంనిర్మల నివాళులు అర్పించి దహనక్రియలకు తనవం తు సాయంగా రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. మృతురాలి కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## కాపురంలో చిచ్చు పెట్టాడని బామ్మర్దిపై దాడి!

**చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త:** ప్రశాంతంగా సాగుతున్న కాపురంలో తమ బామర్థి చిచ్చు పెట్టాడని భావించిన బావ తన స్నేహితుడితో కలిసి బామర్థిపై కత్తులతో దాడి చేశాడు. ఈ కేసులో కత్తులతో దాడికి పాల్పడిన ఆనంద్, సాయిలను చిత్తూరు టుటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిత్యం రద్దీగా వుండే చిత్తూరు చర్చివీధిలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రెండు సంవత్సరాల క్రితం ఆనంద్, జోత్స్నలు ప్రేమించి పెళ్ళి చేసుకొన్నారు. ఏడాదిన్నర పాటు వీరి కుటుంబం సాఫీగా జరిగింది. ఈ క్రమంలో ఇటీవల జోత్స్న తన భర్త ఆనంద్‌తో కలిసి వుండలేనని చెప్పి విడాకులకు సిద్ధమైంది. తమ కుటుంబంలో కలహాలకు కారణం జోత్స్న సోదరుడు ప్రదీప్ అని ఆనంద్ నిర్ధారించి అతనిపై కక్ష పెంచుకొన్నాడు.అతనిపై దాడి చేయాలని నిర్ణయించిన ఆనంద్ గురువారం రాత్రి ప్రదీప్‌తో పాటు అతని స్నేహితుడు చర్చివీధిలోని ఒదుకాణంలో వుండటంతో ఆనంద్ ప్రదీప్‌పై కత్తులతో దాడి చేశాడు. ఈ దాడిలో ప్రదీప్ తో పాటు అక్కడే వున్న వినోద్ గాయపడ్డాడు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేసిన టుటౌన్ పోలీసులు ఆనంద్, సాయిలను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టుటౌన్ ఎస్ఐ మల్లికార్జున్ తెలిపారు.

## ఎన్నికల స్టంట్

- సమస్యలు పరిష్కరించేది తామే అని బిల్డప్
- డిఇఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

**చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు సమస్యలు ఏమి లేనట్లు! ఇప్పుడే



ఉపాధ్యాయులు సమస్యల వలలో కొట్టుమిట్టాడి ఇరుక్కొని పోయినట్లు! ఇప్పటికిప్పుడు సాయంత్రం 5.30 గంటలకు డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించకపోతే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం లేనట్లు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం భావించింది. ఈ మేరకు ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చిన తమ ఆధ్వర్యంలోనే పరిష్కారం చేయాల్సివుంటుందని యుటిఎఫ్ భావిస్తోంది. జిల్లాలో సోమవారం జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను దృష్టిలో వుంచుకొని యుటిఎఫ్ హడావుడిగా ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి కేంద్రీకరించింది. విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తుండటంతో పర్యవేక్షణ పేరిట విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తున్నారని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సకాలంలో ఇవ్వకపోయినా, విద్యార్థులకు ఇచ్చిన బూట్లు, బ్యాగులు చిరిగిపోయినా, పిల్లలు హోమ్‌వర్క్ చేయకపోయినా ప్రతి విషయానికి ఉపాధ్యాయులనే బాధ్యులను చేయడం పద్ధతి కాదని యుటిఎఫ్ నాయకులు ధ్వజమెత్తారు. కొద్ది నిముషాల వ్యవధిలో పాఠశాలకు ఆలస్యంగా వెళ్ళిన ఉపాధ్యాయులకు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారని ఆరోపించారు.

## రహదారులపై నిర్మాణ వ్యర్థాలను వేస్తే చర్యలు తప్పవు : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, మార్చి 10, ప్రభాతవార్త :



తిరుపతి నగరంలోని రహదారిపైన, రహదారుల పక్కన భవన నిర్మాణ వ్యరాలను వేస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి హెచ్చరికలు జారీ చేసారు. తిరుపతి గెస్ట్ లైన్ పక్కన వెలుతున్న అన్నమయ్య మార్గ్‌లో కొంత మంది భవన వ్యర్థాలను గుట్టలుగా పోసి వుండడాన్ని శుక్రవారం పరిశీలిస్తూ మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, ప్లానింగ్ సిబ్బంది ఇలాంటి వాటిపై తీవ్రంగా స్పందించి సంబంధిత వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిపై నిఘా పెట్టి తగు చర్యలు చేపట్టి చట్ట పరిధి మేరకు భారీ స్థాయిలో అపరాధ రుసుము విధించాలన్నారు. అవసరమున్న చోట ఫెన్సింగ్ వేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని, రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తా చేదారంలాంటివి వేస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వ్యర్థాలను రహదారులపై వేసే వాహనాల పోటోలను మున్సిపల్ సిబ్బందికి పంపించేలా చూడాలని ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ అంజలి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, ఎస్ఈ తిరుమాలిక మోహన్,ఎంఈవెంకట్రామిరెడ్డి,డిఈ విజయకుమార్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ షణ్ముగం పాల్గొన్నారు.

## పొయ్య గ్రామ ఎస్సీ కాలనీ పైపులైన్ లీకేజీకి మరమ్మతులు

తొట్టంబేడు, మార్చి 10 ప్రభాతవార్త :



పొయ్య గ్రామంలోని ఎస్సీ కాలనీకి తాగునీటి సరఫరాను అందించే పైపులైన్ లీకేజీ కావడంతో పాటు ఈ గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు జ్వరాలతో బాధపడుతున్నారు. దీంతో స్పందించిన ప్రజాప్రతినిధులు వెంటనే మరమ్మతులు చేయించి పైపులైను లీకేజీని అరికట్టారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి చెంచయ్య ఆధ్వర్యంలో పనులు చేయించి దళితవాడ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు.

## పొయ్య హరిజనవాడలో వైద్యశిబిరం

తొట్టంబేడు, మార్చి 10 ప్రభాతవార్త :



మండలంలోని పొయ్య గ్రామ హరిజనవాడలో త్రాగునీరు కలుషితమై విషజ్వరాలు ప్రబలి గ్రామస్తులు గత నెలరోజులుగా బాధపడుతున్నారని 'వార్త' దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో విషయం తెలుసుకున్న తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ తేజేశ్వరి తన సిబ్బందితో గ్రామంలో వైద్యసేవలు అందించారు. హరిజనవాడలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికీ వైద్యపరీక్షలు నిర్వహించి ఎవ్వరికి జ్వరాలు లేవని నిర్ధారించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం బుజ్జిమ్మ, ఎంఎల్‌హెచ్‌సి శిరీష, ఆశా కార్యకర్తలు సుబ్బమ్మ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశం వాయిదా

తొట్టంబేడు, మార్చి 10 ప్రభాతవార్త :

తొట్టంబేడు మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఇన్‌ఛార్జి ఎంపిడిఓ తరుణాక్షిరెడ్డి తెలిపారు. సాధారణంగా మూడు నెలలకొకసారి సమావేశం నిర్వహిం చాల్సి ఉంటుంది. అయితే శుక్రవారం జరగాల్సిన మండల సర్వసభ్యసమావేశం ఎన్నికలకోడ్ సందర్భంగా వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. తిరిగి ఎప్పుడు సమావేశం నిర్వహిస్తామో ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయులకు తెలియజేస్తామని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## జిల్లాలోనే 7 వేల దొంగ ఓట్లు

- రిటర్నింగ్ ఆఫీసర్‌కు తెలుగుదేశం నాయకులు ఫిర్యాదు



చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త: ఒక్క తిరుపతి జిల్లాలోనే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వైకాపా నాయకులు 7 వేల దొంగ ఓట్లను నమోదు చేశారని దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలుగుదేశం నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగుదేశం నాయకులు నిమ్మల రామానాయుడు, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు తదితరులు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో దొంగ ఓట్ల నమోదుపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తోందని, ఈ విషయంపై ఇప్పటికే తిరుపతి పరిధిలోని పోలీస్ స్టేషన్లలో 18 పోలీస్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే తిరుపతి జిల్లా కలెక్టర్‌కు సైతం ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు హక్కు పొందడానికి అర్హులని అయితే తిరుపతి జిల్లాలో టెన్త్ ఫెయిల్ అయిన వారిని సైతం డిగ్రీ పూర్తి చేసినట్లు చూపి ఓటర్లుగా నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై విచారంచి తగు చర్యలు తీసుకోవాలని వారు జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

## రంజాన్ మాసం వస్తుంది... దీక్షలకు సిద్ధం కండి!

-నిరాడంబరతకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రవక్త



**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం వస్తుంది. అందరూ ధార్మికతకు, ఆధ్యాత్మిక చింతనకు, మానవుడు ఆచరించాల్సిన ధర్మాలను ఆచరించుటకు సిద్ధం కావాలని జామియా మస్‌జిద్‌లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా హాఫీజే ఖుర్ అన్ రేహాన్ సాహెబ్ పిలుపు నిచ్చారు. నాడు మన ప్రవక్త నిరాడంబరతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రంజాన్ మాసం అల్లాహ్ వరాల జల్లులకు నెలవు అన్నారు.ఈ మాసం స్వర్గపు ద్వారాలు తెరచి ఉంటాయని నరకం ద్వారాలుమూసివేసి ఉంటాయన్నారు. మానవుడు ఆచరించాల్సిన నమాజ్,రోజా, జకాత్‌లు ఆచరించుటకు నిలయం అన్నారు.మన ప్రవక్త షాబాన్ మాసంలో నెలంతా ఉపవాసదీక్షలు పాటించే వారన్నారు. ఆయన ఆచరించిన విధానాలను మనం ఆచరించి భగవద్ అనుగ్రహాన్ని సాధించాలన్నారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో మూడు ముఖ్యమైన అంశాలను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఉపవాసదీక్షలు పాటించే టప్పుడు మిత భోజనానికి అవకాశం కల్పించాలన్నారు. సత్యసంధతతో దీక్షలను, భగవంతుని మార్గంలో ఆచరించాలని,అలాగే తాము స్వతహాగా సంపాదించిన సంపాదను వినియోగించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. అయితే నేడు మనం ఉపవాసదీక్ష అంటే వేకువ జామున రోజు సరిపడ్డ పదార్థాలను ఆరగించటం ఉపవాస దీక్ష పేరుతో చక్కగా నిద్రించటం పరిపాటిగా మారిందన్నారు. నాడు ప్రవక్త కఠినమైన వేసవి కాలంలో ఉపవాసదీక్షలకు ప్రాధాన్యత ఇచ్చే వారన్నారు.అల్లాహ్ ఆదేశాలను ప్రవక్త ఆచరించిన విధానాలను ఆచరించి రంజాన్ మాసంలో అల్లాహ్ వరాలను పొందాలని ఆయన పిలుపు నిచ్చారు. మనం సంప్రదాయ విధానాలను కాకుండా సొంత విధానాలను అమలు పరిస్తే ఫలితం అంతంత మాత్రంగానే ఉంటుందని వివరించారు.

## అధికార పార్టీకి దిగజారుడు రాజకీయాలు తగదు

శ్రీకాళహస్తి, మార్చి 10 ప్రభాతవార్త :



అధికారపార్టీ దిగజారుడు రాజకీయాలు తగదని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదిత మోరే ఓప్రకటనలో అన్నారు. ఈసందర్భంగా శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని దీన్ని అంత మొందించాలన్నా, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలనాన కొత్తపరిశ్రమల స్థాపనకు ఉద్యమించాలన్నా అది ఒక్క తెదేపాకే సాద్యం అన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో ప్రజలే వైకాపా ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్తారన్నారు. ఇప్పటికే పెరిగిన వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలతో సామాన్యమానవుడు జీవనం చేయలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరాచక పాలనకు బుద్దిచెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెదేపాదే విజయం అని వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**శ్రీకాళహస్తిరూరల్, మార్చి 10 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తి మండలం చెర్లోపల్లి గ్రామ దళిత వాడ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తొండమనాడుకు చెందిన వ్యక్తి గాయపడినట్లు సమాచారం. 108కు సమాచారం అందిన వెంటనే గాయపడిన వ్యక్తిని శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి తిరుపతికి తరలించారు.వివరాలు ఇలా ఉన్నాయి. తొండమనాడుకు చెందిన ఉప సర్పంచ్ ఎస్ వెంకటయ్య (55) మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా చెర్లోపల్లి దళితవాడ వద్ద వెనుక నుంచి వస్తున్న మరో మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటయ్య కాలుకు గాయమైంది. రూరల్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మికుని దుర్మరణం

తడ, మార్చి 10 ప్రభాతవార్త

తడ మండలం బోడిలింగాలపాడు వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. తడకండ్రిగలోని ఒక పరిశ్రమలో పనిచేస్తున్న మునుస్వామి (37) తన సహోద్యోగి బద్రితో కలిసి విధులు ముగించుకొని మోటార్‌బైక్‌పై వెళుతుండగా, కంటైనర్ లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మోటార్‌సైకిల్ వేగంగా జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌ను ఢీకొనడంతో మోటార్‌సైకిల్ నడుపుతున్న తడ మండలం వాటంబేడుకు చెందిన మునుస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. తడ ఎస్ఐ జెపి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుపతి డివిజన్

## ఎన్నికల బూత్‌ను పరిశీలించిన ఎస్ఐ

కేవీబీ పురం, మార్చి 10 ప్రభాతవార్త:



కేవీబీ పురం మండలంలోని జడ్పీ హైస్కూలులో ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్టు ఎస్ఐ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదీ పాఠశాల చుట్టూ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ప్రజలు, నాయకులు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో కలసి ఎన్నికల బూతులను సందర్శించారు. ఆర్ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేవీబీ పురం మండలంలో ఉపాధ్యాయుల ఓట్లు 18 పట్టభద్రుల ఓట్లు 1002 మొత్తం 1021 ఓట్లుఉన్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లోకనాథం, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం యాదవ్, వీఆర్వో మునిగోపాల్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లతోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గదులను సిద్ధం చేసినట్టు అందుకు సంబంధించిన విద్యుత్ సరఫరా గాలి, వెలుతురు వచ్చే విధంగా ఏర్పాటు చేశామని, ఎన్నికల బూతు ఒకటి ఎమ్మెల్సీ ఎన్నికల ఉపాధ్యాయ పట్టభద్రులు ఏర్పాటు చేశామని తహసీల్దార్ ద్వారకానాథరెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల బూతుల్లో ఇంటర్నెట్ సదుపాయాన్ని కూడా కల్పించినట్లు ఎన్నికల నియామకవళి మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం యాదవ్ పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండదు

రేణిగుంట, మార్చి 10 ప్రభాతవార్త:

రేణిగుంట విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేణిగుంట సబ్ డివిజన్ ఏపీ ఎస్‌పీడీసీఎల్ ఆపరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ప్రభాకర్ తెలిపారు. రేణిగుంట పట్టణం, తూకివాకం, కరకంబాడి, గురవరాజు పల్లె, గాజులమండ్యం, ఎలమండ్యం పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు నరకడం,సబ్‌స్టేషన్‌ల్లోమరమ్మతులు,మెయింటెనెన్స్,దృష్ట్యావిద్యుత్‌సరఫరానునిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## వరుస సెలవులు...!

-తిరుపతిలో టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం పడిగాపులు



తిరుమల,మార్చి10 ప్రభాతవార్తప్రతినిధి: వరుససెలవులు కావడం, వారాంతం రెండవశని,ఆదివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 5గంటలకే అటు తిరుమలలో ఇటు తిరుపతిలోనూ భక్తులు పోటెత్తారు. తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు కోసం భక్తులు భారీగా చేరుకున్నారు. దాదాపు 30వేల మందికి పైగా భక్తులు తమిళనాడు,కర్నాటకతోబాటు తెలుగురాష్ట్రాల నుంచి తరలివచ్చారు. భూదేవి కాంప్లెక్స్‌లోని కౌంటర్‌కు చేరుకునేందుకు భక్తులు సుమారు అర కిలో మీటరు దూరం వరకు అదనపు లైన్లు చేరాయి.

## మహిళల ఆరోగ్యమే మానవాళి ఆరోగ్యం

తిరుపతి (విద్య), మార్చి 10 ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం యూనిట్ 3, సంకల్ప సూపర్ స్పెషాలిటీ వారి సౌజన్యంతో, కుంట్రపాకం గ్రామంలో ఉచిత జనరల్, గైనకాలజీ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనిట్ 3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నీరజ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం వ్యక్తిగత జీవితం పైనే కాకుండా ఆర్థిక వ్యవస్థ పైన కూడా తీవ్ర ప్రభావం చూపిస్తుందని, కుటుంబం మొత్తానికి ఆరోగ్యాన్ని అందించే మహిళ తన ఆరోగ్యం పైన, తనకు అవసరమైన విశ్రాంతి పైన కూడా కచ్చితంగా శ్రద్ధ చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శుభ, పద్మనాభ రెడ్డి, కరిముల్లా, సంకల్ప ఆసుపత్రి జనరల్ మేనేజర్ జాన్ చౌదరి, మనేజర్ ఆసిఫ్, ఇతర వైద్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా దాదాపు 100 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.

## శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల 47వ వార్షికోత్సవం

-టిటిడి కళాశాలల్లో చదవడం పూర్వ జన్మ సుకృతం : జేఈవో సదా భార్గవి

తిరుపతి (క్రీడ), మార్చి 10 ప్రభాతవార్త :



శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంతగల టీటీడి కళాశాలల్లో చదవడం విద్యార్థినుల పూర్వ జన్మ సుకృతమని జేఈవో సదా భార్గవి పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల 47వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జెఈవో మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, పట్టుదలతో శ్రమిస్తే అనుకున్న స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. విద్యార్థినులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, క్రమశిక్షణలో నడచుకుని చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కళాశాలలో నిర్వహిస్తున్న డిఇసిఇ డి. ఫార్మసీ గ్రూపులకు నేషనల్ బోర్డు అఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు లభించడం హర్షణీయమన్నారు. ఇందుకోసం సహాయ సహకారాలు అందించిన అన్ని విభాగాల అధికారులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిటిడి విద్యాశాఖ అధికారి డా. ఎం. భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. అసుంత, ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఎం. మునిరత్నం నాయుడు అధ్యాపకుడు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

నగరి, మార్చి 10 ప్రభాతవార్త:



వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నగరి మున్సిపాలిటీ కీళపట్టు సచివాలయ పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లకు మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 14న పకడ్బందీగా జాతీయ నులి పురుగుల నిర్మూలన

పుత్తూరురూరల్, మార్చి 10 ప్రభాతవార్త:



ఈ నెల 14న 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికి శత శాతం ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రల పంపిణీ జరగాలని డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో డా. సుధారాణి సూచించారు. శుక్రవారం పుత్తూరు మండలంలోని పరమేశ్వర మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పలు రికార్డును పరిశీలించారు. మందుల నిల్వ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఈ మాత్రలు మధ్యాహ్నం ఆహారం తీసుకున్న తరువాత ఒక సంవత్సరం నిండిన పిల్లలకు సగం మాత్ర ఇవ్వాలని, 2 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాలు నిండిన పిల్లలకు ఒక మాత్ర చొప్పున మాత్రలు చప్పరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగిలిపోయిన పిల్లలకు ఈ నెల 18న వారికి కూడా ఆల్బెండ జోల్ మందులు మింగించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా. హేమభూషణరెడ్డి, డా. కల్యాణి, ఎంపీహెచ్‌వో రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బలిజభవన్ భూమిపూజకు రండి!

తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త:



ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు స్థానిక నరసింహతీర్థం రోడ్డులోని బలిజభవన్‌కు చెందిన ప్రహరీ గోడ నిర్మానానికి స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం చేపడతామని తిరుపతి బలిజ జేఏసి అధ్యక్షుడు నీలం బాలాజి,కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్‌లు తెలిపారు.శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నగర డిప్యూటీ మేయర్ ముద్రనా రాయణతో కలిసి వారు మాట్లాడుతూ నగరంలోని బలిజ కులస్తులకంటూ ఒక బలిజభవన్ అనేది ఉండాలని ఒక డ్రీమ్ అని,అది నేడు సాకారం అవుతున్నందున చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సమా వేశంలో బలిజ సంఘం నాయకులు డా॥కరుణానిధి,ఆళ్వార్ మురళి,బాలిశెట్టి కిషోర్,అనిల్ రాయల్, సురేష్,వెంకటేష్,రవీంద్ర,రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రీషియన్‌కు ఆర్థిక సాయం

నగరి, మార్చి 10 ప్రభాతవార్త:



వయో వృద్ధాప్యంలో పాటు అనారోగ్యంతో బాధపడుతూ ఎలక్ట్రికల్ పనులకు హాజరు కాలేక మంచానికే పరిమితమైన ఎలక్ట్రీషియన్ రామచంద్రకు ఎలక్ట్రికల్ అసోసియేషన్ వారు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం రామచంద్ర ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించిన అసోసియేషన్ సభ్యులు ఆర్థికసాయాన్ని అందించి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఏ.ఎస్.రవి, కె.ఏ.కుమార్, టి.దామోదరం, టి.ఈశ్వరన్, జి.హేమాద్రి, అరుణ గిరి, జి.ఆర్.ప్రభు, ఎన్.ఎస్.మురళి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

**CHENGE OF NAME**

I.(OLD NAME)**SIDDAVATATAM SANTAMMA** W/O SIDDHAVATAM BHASKAR REDDY CHANGE MY NAME IS (NEW NAME) **SIDDHAVATAM SANTAMMA** W/O SIDDHAVATAM BHASKAR REDDY RESI 2-41/7 SANKAR REDDY NAGAR M.R.PALLI, TIRUPATI, DT AP. OLD PP NO H3563815

# ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

## -గెజిటెడ్ సంతకం ఆధారంగానే ఓటు నమోదు -సాఫ్ట్‌వేర్ తప్పిదం వల్లే ఒకే అడ్రసులో పలు ఓట్లు -దొంగ ఓట్లగా ప్రయత్నిస్తే కఠిన చర్యలు -విలేకరుల సమావేశంలో కలెక్టర్ వెంకట రమణారెడ్డి

**తిరుపతిరూరల్, మార్చి10 ప్రభాతవార్త:**

ఏలాంటి అపోహలకు తావు లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగానే ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఒకే అడ్రస్‌లో పలు ఓట్లు ఉన్నాయని, బోగస్ సర్టిఫికేట్స్‌పై వస్తున్న ఫిర్యాదులపై కలెక్టర్ వివరణ ఇచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గత రెండు, మూడు రోజులుగా ఒకే ఇంటి నెంబర్‌తో ఎక్కువ ఓట్లు ఉన్నాయని, బోగస్ సర్టిఫికేట్స్ పెట్టారని సి.పి.ఓ నుండి రాజకీయ పార్టీల నుండి ఫిర్యాదులు అందాయని, పరిశీలిస్తే కంప్యూటర్ ఎంట్రీ సమయంలో జరిగిన పొరపాట్లు, దరఖాస్తులలో ఉన్న అడ్రస్‌లను పరిశీలిస్తే ఆ ఓటర్లు ఉన్నట్లు తెలిందన్నారు. డేటా ఆఫరేట్ తప్పిదానికి కారుకులపై చర్యలు తప్పవని, 138 పోలింగ్ కేంద్రాలు వుంటే 6పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిందన్నారు. ఒకే ఇంటి నెంబర్‌పై ఉన్న ఓట్లు గమనిస్తే 110 తేలాయని, ధరఖాస్తుల మేరకు ఆ ఓటర్లు వేరే అడ్రసులో ఉన్నారని తెలిసిందన్నారు.



గెజిడెడ్ అధికారుల అటెస్టేషన్ వున్న సర్టిఫికేట్స్ మాత్రమే జాబితాలో ఉంచామని తెలిపారు. బోగస్ ఓట్లకు తావు లేదన్నారు. బోగస్ ఓట్లు అని తేల్చడం తమ పరిధిలో లేదన్నారు. తిరుపతిలో 14 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమని గుర్తించడం జరిగిందని, వెబ్ కాస్టింగ్, వీడియో గ్రఫీ, ఎ.ఎస్.డి లిస్టు అందుబాటులో వుంచి, ఓటరు స్లిప్‌తో పాటు ఐడి ఖచ్చితంగా పరిశీలిస్తామని తెలిపారు. దొంగ ఓట్లుకు తావు లేకుండా చర్యలు చేపడతామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని మైక్రో అబ్జర్వర్‌గా నియమించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రంలో జరిగే విషయాలను రికార్డ్ చేసి జిల్లా ఎన్నికల అధికారి సంబంధం లేకుండా నేరుగా ఎన్నికల కమిషన్ నియమించిన పరిశీలకులకు అందిస్తారని తెలిపారు. ఎవరికీ భయాందోళన అవసరం లేదని అనెల 13న ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని తెలిపారు.

## చారిత్రాత్మక చంద్రగిరిలో చెవిరెడ్డికి తిరుగులేదు.

ఆత్మీయ సభ అద్భుత స్పందన .. పోటెత్తిన జనసంద్రం

**చంద్రగిరి, మార్చి 10 ప్రభాతవార్త:**





చారిత్రాత్మక చంద్రగిరి నియోజకవర్గంలో ఎంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి తిరుగులేదని పోటెత్తిన జనసంద్రం గొంతెత్తి ఘోషించింది. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, తొండవాడ వద్ద శుక్రవారం వైసిపి ఆధ్వర్యంలో ఆత్మీ సభ నిర్వహించారు. ఆత్మీయ సభకు నియోజకవర్గంలోని ప్రజల నుండి అద్భుత స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికై రూ.430 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు.250 ఆర్ఓ వాటర్ ప్లాంట్‌లు, పర్యావరణ పరిరక్షణకు 10 లక్షల మొక్కలు, 430 రచ్చబండలు, పోలీస్ స్టేషన్, రెవెన్యూ, మండల పరిషత్, ఆసుపత్రులలో ప్రజలు నిరీక్షణకై రిసెప్షెన్ సెంటర్లు, చంద్రగిరి మండలంలో 16 ఎయిర్ కండీషన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 1150 సిమెంట్ రోడ్లు, 340 బిటీ రోడ్లు, 115 మెటల్ రోడ్లు, నిర్మించడం జరిగిదన్నారు. అయినా దేనికీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి ప్రచారం పొందలేదన్నారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రాణాంతక మహమ్మారి కరోనా కమ్ముకున్న వేళ భయపడి పారిపోలేదన్న ఆయన బాధితులకు ఆత్మస్థైర్యం కల్పించేందుకు వారితో మాట్లాడాను, అవసరమైన వస్తు సామ గ్రిని ఉచితంగా అందజేసి నేనున్నాంటూ భరోసా కల్పించానన్నారు. నాపై విమర్శలు చేసిన వారి విజ్ఞతకే వదలిపెడుతున్నట్లు తెలిపారుఅదేవిధంగా ఎంపి మిథున్ రెడ్డి మాట్లాడుతూ మనసున్న నాయకుడు మీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆధరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధిలో, ప్రజల కష్ట సుఖాలలో చెవిరెడ్డి భాగస్వామ్యం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుతో విశాఖ సమ్మిట్‌లో రూ.13 లక్షల కోట్లు పెట్టు పెడుబడులు వచ్చినట్లు తెలిపారు.

## దారుశిల్పి హస్తకళాకారులకు వ్యాపార అవగాహన సదస్సు



**శ్రీకాళహస్తి, మార్చి 10 ప్రభాతవార్త :**

దారుశిల్పి హస్తకళాకారులకు రాష్ట్రీయసేవా సమితి సెమినార్ హాలులో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా యాచందర్‌రెడ్డి, ధీరజ్, డిజైనర్ అశ్విని, శిల్పామారం పరిపాలనాధికారి ఖాదర్‌వల్లి, హ్యాండీక్రాఫ్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ టి.సత్యమూర్తి, హ్యాండీ క్రాఫ్ట్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమాన్ని అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా చిత్తూరు హ్యాండీక్రాఫ్ట్ ప్రొడ్యూసర్ కంపెనీ ఎండి గుమ్మడిపూడి దశదధాచారి మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధి కోసం మంచి పారిశ్రామిక వేత్తగా ఎదగాలంటే ఎలా మెలకువలు అవసరమే సవివరంగా తెలిపారు. ముఖ్యఅతిధులుగా విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ హస్తకళల వ్యాపార అభివృద్ధికోసం అనేకమైనటువంటి సూచనలు చేయడం జరిగింది. ఇతర ముఖ్యఅతిధులు హస్తకళల వ్యాపార అభివృద్ధికోసం అనేకమైన కార్యక్రమాలు సూచనలు చేశారు. అవగాహన కార్యక్రమం వల్ల కళాకారులకు కొయ్యబొమ్మల తయారీ విధానం నుంచి ప్యాకింగ్, ఎగుమతులు చేయడం ఈమార్కెటింగ్ నాణ్యతపై కొయ్య బొమ్మల తయారీ విధానంనుంచి ప్యాకింగ్, ఎగుమతులు చేయడం నాణ్యత డిజైన్ల పెంపుదల తదితర విషయాలపై కూలకషంగా వివరించారు. కళాకారుల సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి తీసుకెళ్తామని విచ్చేసిన అతిధులు తెలిపారు. కార్యక్రమంలో సుమారు 20మంది కొయ్యబొమ్మల కళాకారులు పాల్గొన్నారు.

## ఈనెల 15 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

-డిఆర్వో శ్రీనివాసరావు

**తిరుపతిరూరల్, మార్చి10 ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ మొదట, రెండోవ సంవత్సర పరీక్షలు ఈనెల 15 నుండి ఏప్రిల్ 4వరకు



జరుగుతాయని, పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డిఆర్వో శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వాహణపై డిఆర్వో సమీక్ష నిర్వహించగా, కన్వీనర్, ఆర్ఐఓ రమేష్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో డిఆర్వో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సర పరీక్షల నిర్వాహణ సమయం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నాం 2గంటల వరకు ఉంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తే ఏర్పాటు ఉంటుందన్నారు. ఉదయం 6గంటల నుండి పరీక్షా కేంద్రాలకు బస్సు సౌకర్యం, పరీక్షా సమాయాల్లో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా సంబంధిత అధికారులు చూడాలన్నారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 58750 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని డి.ఇ.ఓ తెలిపారు. ఎండల దృష్ట్యా త్రాగునీరు, వైద్యశాఖ వైద్యశిభిరం ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ అందజేయాలన్నారు. ఎస్ హెచ్ ఓలు పోలీసు స్టేషన్ నందు ప్రశ్నాపత్రాలు భద్రత చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ఐఓ రమేష్, ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి స్వర్ణలత, డిఇఓ శేఖర్‌ఖ, వైద్యఆరోద్య, పోలీసు, ఆర్టీసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిజేపి,జనసేన పొత్తుతోనే 24 ఎన్నికల్లో పోటి

-బిజేపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు

**వెంకటగిరి, మార్చి 10 ప్రభాతవార్త :**



రాబోవు ఎన్నికల్లో జనసేన పార్టితో కలిసే బిజేపి పోటి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తెలిపారు.శుక్రవారం నాడు ఆయన వెంకటగిరిలోని బిజేపి కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాటా్లడుతూ బిజేపి, జనసేన పొత్తు ఎప్పుడో కుదిరిందని తెలిపారు. కాగ రాష్ట్రాన్ని ప్రభుత్వం అప్పుల పాల్జేసినట్లు తెలిపారు.12200 కోట్ల రూపాయలను రాజధానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తే రాజధాని నిర్మాణం జరుగలేదన్నారు. కేంద్రం ఇస్తున్న నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నట్లు తెలిపారు. 8లక్షల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో రొడ్లను నిర్మిస్తున్నట్లు వివరించారు, రాష్ట్రంలో ఏ చిన్న అభివృద్ధి జరిగినా అది కేంద్రం ఇచ్చిన నిధులేనని తెలిపారు. ప్రధానమంత్రి చేస్తున్న పాలన ప్రప ంచ దేశాలకే ఆదర్శంగా ఉన్నట్లు తెలిపారు. బిజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ దేశాలు కూడ బయపడుతున్నట్లు తెలిపారు. గతంలో ఇతర దేశాల వారు మన దేశాన్ని బయపెట్టేవారని తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత ఇతర పార్టీకి లేదని తెలిపారు. ఎంఎల్‌సి పదవి అనేది ఎంతో విలువైనదని తెలిపారు.సోమశిల-స్వర్ణముఖి లింకుకెనాల్ పనులు పూర్తి చేయలేదన్నారు, చేనేత కార్మిలకు సమస్యలను పరిష్కరిసా్తనని చెప్పారు. ఆయన వెంట నియోజవర్గ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్‌నాయుడు, నాయకులు శ్రావణ్‌కుమార్, యేగేశ్వరనాయుడు, గురుప్రసాద్ తదితరులు ఉన్నారు,

## ప్రధానోపాధ్యాయులకు ఎస్ఎస్‌సీ పరీక్షల శిక్షణ తరగతులు

**పుత్తూరురూరల్, మార్చి 10 ప్రభాతవార్త:**




ఏప్రిల్‌లో 10వ తరగతి విద్యార్థులకు జరిగే పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యార్థులను ఎలాంటి భయాందోళనకు గురి చేయకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డా.వి.శేఖర్ తెలిపారు. శుక్రవారం పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన పుత్తూరు డివిజన్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఆరు పేర్లకు మాత్రమే పరీక్షలు(100 మార్కులకు) నిర్వహించడం వలన పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, సరైన వెలుతురు, ఫ్యాన్‌లు, ఫర్నిచర్స్ ఏర్పాట్లు చేయాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బాలికలను మహిళా ఉపాధ్యాయునిలు, మాత్రమే పరిశీలించి పరీక్షా గదులకు పంపాలన్నారు. అబ్బాయిలను పురుష ఉపాధ్యాయులు పరిశీలించి పంపాలన్నారు. ప్రతి పరక్షా కేంద్రం వద్ద పోలీసులు, ఆరోగ్య సిబ్బంది ఉంటారని, తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి రఘురామయ్య, మండల విద్యాశాఖ అధికారి తిరుమలరాజు, తిరుపతి డీసీసీబీ చైర్మన్ వంశరాజా, ప్రధానోపాధ్యాయులు సురేష్, 11 మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వందశాతం ఓట్లు పోల్ కావాలి

**నగరి, మార్చి 10 ప్రభాతవార్త:**



మార్చి 13వ తేదీ జరగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వంద శాతం ఓట్లు పోల్ అయ్యే విధంగా మనమంతా సమిష్టిగా కృషి చేయాలని మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో నగరి మండల పార్టీనాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 7714 పట్టభద్రుల ఓట్లుఉన్నాయని, ఓటింగ్ రోజున వంద శాతం ఓట్లు పోల్ అయ్యేలా మనమంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. వంద శాతం ఓట్లు వైసీపీ బలపరచిన అభ్యర్థులైన పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి వేసేలా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరును కలసి వైసీపీ బలపరచిన అభ్యర్థులకే ఓటు వేయాలని కోరాలన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి మంచి సేవాగుణం కలిగిన అభ్యర్థులనే ఎంపిక చేశారని, వారిని గెలిపించాల్సి న బాధ్యత మనపై ఉందన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఫలితాలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరిగి పునరావృతం అవుతాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ భార్గవి, ఆర్‌బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**పుత్తూరురూరల్, మార్చి 10 ప్రభాతవార్త:**



పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు పుత్తూరు ప్రా జెక్టు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మజ పాల్గొని మహిళలు తమ శక్తి సామర్థ్యాలను కుటుంబం కోసం విసిగించుకుంటూ వ్యక్తిగ జాగ్రత్తలకు కూడా సమయం కేటాయించుకోవాలని తెలియజేశారు. అంగన్‌వాడ కార్యకర్తలు మునికుమారి, ఆదిలక్ష్మమ్మలను శాలువలతోసత్కరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు భారతి, అనిత, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## యువ ఇంజనీర్లు నూతన ఆవిష్కరణలు కనుగొనాలి

**కోట, మార్చి 10 ప్రభాతవార్త :**



యువ ఇంజనీర్లు నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో యాక్సిన్-2కె23 జాతీయ స్థాయి సాంకేతిక వైజ్ఞానిక సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకడమిక్‌తో పాటు ఎక్స్ట్రా కరికులం యాక్టివిటీస్, పలు అంశాలకు విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి కార్యక్రమాలకు యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. దేశంలోని పలు రాష్ట్రాల ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఒకేచోటకు చేరి వారి సాంకేతికపరమైన పరిజ్ఞానాన్ని, అభిప్రాయాలను చెప్పుకునేందుకు ఇలాంటి సదస్సులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ జి.హరినాథరెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత, నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని కోరారు. ఈ సదస్సుకు 120కి పైగా సాంకేతిక పత్రాలను స్వీకరించినట్లు సమన్వయకర్త జి.కామేశ్వరి తెలిపారు. ఈ సదస్సులో పేపర్ ప్రజంటేషన్, పోస్టల్ ప్రజంటేషన్, స్పాట్ ఈవెంట్స్, ప్రాజెక్టు ఎక్స్‌పో నిర్వహించి ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు.

## వార్త ప్రభావం

చిన్నారిని చితకబాదిన పంతులమ్మపై సస్పెన్షన్ వేటు

– డిఇఒ విజయేంద్రరావు

**కుప్పంరూరల్, మార్చి 10 ప్రభాతవార్త :**



మండలంలోని కూర్మానిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు రేఖపై జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు శుక్రవారం సాయంత్రం సస్పెన్షన్ వేటు విధించారు. పాఠశాలలో చదివే నాలుగో తరగతి బాలిక ముజ్జును కర్రతో విచక్షణా రహితంగా ఉపాధ్యాయురాలు రేఖ చితకబాదడంపై శుక్రవారం 'వార్త'లో చిన్నారిని చితకబాదిన పంతులమ్మ అనే కథనం వెలువడిన విషయం విదితమే. దీంతో శుక్రవారం ఉదయం ఎంఇఒ మహబూబ్ బాషా, హెచ్‌ఎంలు వెంకటేష్‌బాబు, రంగనాథంలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. విచారణ నిమిత్తం గ్రామానికి వెళ్లిన ఎంఇఒ, హెచ్‌ఎంలతో గ్రామస్తులు వాగ్వ్వాదంకు దిగారు. అసలు ఆ టీచరు మాకొద్దు అంటూ నినాదాలు చేశారు. అప్పటికే పాఠశాలలో బయోమెట్రిక్ వేసిన ఉపాధ్యాయురాలు రేఖను ఎంఇఒ ఇంటికి పంపించి సిఆర్‌పికి పాఠశాల నిర్వహించాలని సూచించారు. తమ పిల్లలనైతే ఆ ఉపాధ్యాయురాలు ఇలా కొడుతుందా అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ పిల్లలను కొట్టి గాయపరచడం ఆమెకు పరిపాటిగా మారిందన్నారు. సదరు ఉపాధ్యాయురాలిని మార్చకుంటే తాము పాఠశాలకు తాళాలు వేస్తామని పేర్కొన్నారు. కాగా ఉపాధ్యాయురాలి పనితీరుపై ఎంఇఒ, హెచ్‌ఎంలు విచారించగా పలు విషయాలు వెలుగు చూశాయి. మధ్యాహ్నం వేళల్లో ఉపాధ్యాయురాలు పాఠశాలకు తలుపులు వేసి నిద్రపోవడం జరుగుతుందని అలాగే ఆమె భర్త కూడా రోజూ ఉపాధ్యాయురాలితో పాటు పాఠశాలకు వస్తుంటాడని తేలింది. పిల్లలను కొట్టిన అనంతరం ఈ విషయం తల్లిదండ్రులకు తెలిపితే టిసి ఇచ్చి పంపేస్తానని విద్యార్థులను బెదిరిస్తున్నట్లు సైతం తెలిసింది. ఈమేరకు ఎంఇఒ మహబూబ్ బాషా గ్రామస్తుల డిమాండ్, ఉపాధ్యాయురాలి పనితీరుపై జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక పంపగా జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్ర రావు తక్షణమే స్పందించి ఉపాధ్యాయురాలిపై సస్పెన్షన్ విధించారు.

## పిఇఎస్ ఆస్పత్రిలో 2కోట్లతో అత్యాధునిక సిటి స్కానర్ సేవలు

– పిఇఎస్ అసోసియేట్ మెడికల్ డైరెక్టర్ డా॥ రూప సురేష్

**కుప్పం, మార్చి 10 ప్రభాతవార్త :**





కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక 32స్లైస్ రివల్యూషన్ సిటి స్కానర్‌ను అందుబాటులో తెచ్చినట్లు పిఇఎస్ అసోసియేట్ మెడికల్ డైరెక్టర్ డా॥ రూప సురేష్, డీన్ మరియు ప్రిన్సిపాల్ డా॥ హెచ్‌ఆర్ కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం అత్యాధునిక సిటి స్కానర్‌ను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సుమారు 2కోట్ల వ్యయంతో అత్యాధునిక సిటి స్కానర్‌ను ప్రజలకు అందుబాటులో తెచ్చామన్నారు. దీని ద్వారా ప్రజలకు అతి తక్కువ సమయంలో వైద్య ఫలితాలు పొందవచ్చున్నారు. 16స్లైస్ స్కానర్ కంటే 32స్లైస్ స్కానర్ ఎక్కువ కవరేజ్ ఇస్తుందన్నారు. ఇలాంటి అత్యాధునిక స్కానర్‌ను పిఇఎస్‌లో ఏర్పాటుచేయడం గర్వకారణమన్నారు. ప్రజలు వ్యయ ప్రయాసలకు ఓర్చి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే వైద్య పరీక్షలు పొందవచ్చున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటిండెంట్ డా॥ చెన్నబసవ పాటిల్, రేడియాలజీ హెచ్‌ఒడి డా॥ రమేష్‌కుమార్, హెచ్‌ఆర్ మేనేజర్ రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# లడ్డు కౌంటర్లు సరే! నీడెక్కడ!!



**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంజనీరింగ్ పని తీరు రోజు రోజుకు తీసికట్టుగా మారుతుంది. దిశ దెశ లేకుండా పనులు చేపడుతున్నారు. ఈ అంశాలకు సంబంధించి పాలకులు కూడా పట్టించుకోవటం లేదనే విమర్శలు బాహాటంగా ఉన్నాయి. ఈ నేపధ్యంలో శివరాత్రికి ముందు సుమారు రూ.33లక్షలతో స్వర్ణముఖి నదీ ఒడ్డున భక్తులకు శాశ్వత మరుగుదొడ్ల సదుపాయంకల్పించుటకు నిర్ణయించారు. ఇది ఎంతో అవసరం.అయితే మరుగుదొడ్ల నుంచి వచ్చే నీరు ఎటు వెళ్ళాలి? పవిత్ర స్వర్ణముఖి నదిలో వదలి పెట్టాలా? అనేది సందిగ్దంలో పడింది. అవుట్‌లెట్ చూసుకొని కదా నిర్మాణాలు చేపట్టాలి? 'ఎద్దు ఈనిందంటే గాట్లో కట్టేయ్' అన్నట్లు అధికారుల తీరుమారింది. నాయకులు ఆదేశిస్తే నిబంధనలు, పరిస్థితి చూసుకోకుండా ఆచరించేసి నవ్వుల పాలౌతున్నారు.

లడ్డు కౌంటర్ వద్ద నీడెక్కడ?

ఇక శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం బిక్షాలగాలిగోపురం సమీపంలో లడ్డు కౌంటర్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన మంచిదే. అయితే ఒక్క కౌంటర్‌ను కట్టి చేతులు దులుపుకుంటేఎలా? ఇక్కడ కొనుగోలు చేసేభక్తుల కనీసం నిలబడటానికి నీడ అవసరంలేదా? అనే ఆలోచన దేవస్థానం అధికారులకు ఉండాలి. కానీ మాకుందుకు? పాలకులు చెప్పారు.మనం ఆచరించేద్దామనే భావనే తప్ప యోచించే పరిస్థితి లేదు.ఇప్పటికైనా దేవస్థానం సొమ్ములు వెచ్చించే సమయంలో సమయస్ఫూర్తి ఎంతో అవసరం అనే విషయాన్ని గుర్తించుకోవాలి.ఇప్పటికైనా లడ్డు కౌంటర్ల వద్ద కనీసం నీడ కోసం ఓ పందిరి అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.